# సూర్య

అనంతపురం జిల్లా | శ్రీ సత్యసాయి జిల్లా

బుధవారం | 31 జనవరి 2024 | పేజీలు 12


# ఓపీకి తప్పని తిప్పలు

- గంటల తరబడి నిరీక్షణ
- పర్యవేక్షణ లోపంతో అవస్థలు
- పట్టించుకోని ఉన్నతాధికారులు
- ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో రోజు ఇదే తంతు






నగరంలోని ప్రభుత్వ సర్వజన ఆసుపత్రికి వచ్చారంటే ఓపిటికెట్ కోసం గంటల తరబడి వేచి చూడాల్సిన పరిస్థితి దయనీయంగా మారింది. మొదటి రోజు సినిమా టికెట్ల కోసం వేచి ఉన్నట్లు గంటల తరబడి క్యూ లైన్‌లో నిలబడి ఓపిటికెట్‌ను దక్కించుకోవాల్సిన పరిస్థితి నెలకొంది. ప్రతిరోజు 2000 నుంచి 3000 వరకు ఆసుపత్రికి వచ్చేవారు ఓపి,ఐపీ టికెట్లను తీసుకుంటున్నారు.

04

**అనంతపురం క్రైం, మేజర్‌న్యూస్:** దీనికి సంబంధించి ప్రతిరోజు 1500 నుంచి 2000వరకు ఓపి ఉంటుంది. దీంతో ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 12 వరకు ఓపి టికెట్‌లు తీసుకోవడానికి అనేక ఫీట్లు చేయాల్సిన పరిస్థితి నెలకొంది. ఈపరిస్థితి తెలిసిన ఉన్నతాధికారులు ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం పై అనేక అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.

## పర్యవేక్షణ లోపం

ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో ఓ పి టికెట్ కోసం గంటల తరబడి వేచి చూసి ఓపి టికెట్ దక్కించుకొని సంబంధిత కౌంటర్ వరకు వెళ్లగా అప్పటికే ప్రధాన వైద్యులు అక్కడి నుంచి వెళ్ళిపోతున్నారు. దీంతో తప్పని పరిస్థితుల్లో ఇతర వైద్యులతో వైద్యాన్ని తీసుకోవాల్సిన పరిస్థితి నెలకొంది. పర్యవేక్షించాల్సిన అధికారులు కనీస చర్యలు కూడా తీసుకోకుండా ఎక్కడో నిద్రావస్థలో ఉన్నట్లు తెలుస్తోంది.



# కౌంటింగ్ కేంద్రాల పరిశీలన

### జిల్లా కలెక్టర్ పి.అరుణ్‌బాబు

**గోరంట్ల, మేజర్ న్యస్ :** రాబోవు సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో జిల్లాకు సంబంధించి లేపాక్షి, గోరంట్ల పట్టణాలలో వివిధ పాఠశాలలో(స్ట్రాంగ్ రూమ్, కౌంటింగ్ హాలు, రిసెప్షన్ కేంద్రం ఏర్పాటునకు సంబంధించిన ఏర్పాట్లను మంగళ వారం జిల్లా కలెక్టర్ పి అరుణ్ బాబు పరిశీలించారు. ఈ కార్యక్రమంలో పెనుగొండ సబ్ కలెక్టర్ అపూర్వ భరత్, ఆర్డీవోలు పుట్టపర్తి భాగ్యరేఖ, కదిరి వంశీకృష్ణ, ధర్మవరం రమేష్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లాలోని 6 అసెంబ్లీ నియోజకవర్గాలు, ఒక పార్లమెంట్ నియోజకవర్గానికి సంబంధించి ఎన్నికల స్ట్రాంగ్ రూమ్, కౌంటింగ్ హాలు, రిసెప్షన్ కేంద్రాలు ఎక్కడెక్కడ ఏర్పాటు చేయాలి, ఎన్ని రూమ్ లు అవసరం అవుతాయి, తదితర వివరాలు జిల్లా కలెక్టర్ సంబంధిత అధికారుల నుంచి అడిగి తెలుసుకున్నారు. ఎన్నికల కమిషన్ ఆదేశాల ప్రకారం కొత్త మాన్యువల్ ను అనుసరించి ఎలాంటి ఏర్పాట్లు చేపట్టాలి, తదితర అంశాలపై అధికారులకు జిల్లా కలెక్టర్ ఆదేశాలు ఇచ్చారు లేపాక్షి మండలంలోని చోళ సముద్రం, నాయిని పల్లి క్రాస్ నందు అంబేద్కర్ గురుకుల ఉన్నత పాఠశాలను పరిశీలించారు. డార్బెంటరీ రూము, వివిధ తరగతి గదులను పరిశీలించారు. ప్రిన్సిపాల్ రూమును, ల్యాబ్ లను పరిశీలించారు, 6.4 వెడల్పు, 15.4 పొడవు గలిగిన గదులను పరిశీలించారు. రెవెన్యూ వారు తయారుచేసిన మ్యాపులను క్షుణ్ణంగా పరిశీలించారు. ఏ ఒక్క ఓటరు కూడా పోలింగ్ కేంద్రానికి చేరుకునేందుకు

మిగతా 03

### మధ్యాహ్న భోజనం పెడుతున్నా

# ఇళ్ల నుంచి విద్యార్థుల క్యారియర్లు

**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ :**



రాజేంద్ర మున్సిపల్ హైస్కూల్లో ఇంటి నుంచి క్యారీ తెచ్చుకొని భోజనం చేస్తున్న విద్యార్థులు

రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని జగనన్న గోరుముద్ద పథకాన్ని ప్రవేశపెట్టింది. ఈ పథకం కింద ప్రత్యేక మెనూ ఏర్పాటు చేసి, రోజు కోడి గుడ్డు కూడా అందిస్తుంది. అయితే పలు పాఠశాలల్లో భోజనంనాణ్యత ఉండకపోవడంతో కొందరు విద్యార్థులు ఇళ్ల నుంచి క్యారీలు తెచ్చుకొని మధ్యాహ్న భోజనం చేస్తున్నారు. నగరంలోని రాజేంద్ర మున్సిపల్ హైస్కూల్లో కూడా మధ్యాహ్న భోజనం నాణ్యతగా వండటం లేదని పలువురు విద్యార్థుల తల్లిదండ్రులు తమ పిల్లలకు ఇళ్ల నుంచి క్యారీలను ఇచ్చి పంపిస్తున్నారు. భోజనం, కోడిగుడ్లు సరిగ్గా ఉడక్కుండానే ఒడ్డిస్తున్నారని దీంతో పిల్లలు ఆ భోజనం తినలేక ఇబ్బందులు పడుతున్నారని, గతంలో ఆ భోజనం తిని కొందరు వాంతులు చేసుకున్నారని పలువురు విద్యార్థులు తల్లిదండ్రులు వాపోతున్నారు. ఈ విషయంపై స్కూల్ హెచ్‌ఎం రాజేశ్వరిని వివరణ కోరగా ప్రభుత్వం ఇస్తున్న బియ్యంతోనే మధ్యాహ్న భోజనం విద్యార్థులకు అందిస్తున్నామని, కోడిగుడ్లను కూడా బాగా ఉడికిన తర్వాతే అందిస్తున్నామని, అయినప్పటికీ కొందరు విద్యార్థులు తల్లిదండ్రులు తమ పిల్లలకు పాఠశాలలో మధ్యాహ్న భోజనం పడదని, అందుకే ఇళ్ళ నుంచి క్యారీలు కట్టించి పంపిస్తున్నామని చెబుతున్నారని, తాము అనేకమార్లు చెప్పిన వినడం లేదని హెచ్‌ఎం తెలియజేశారు. అయితే విద్యాశాఖ అధికారులు స్పందించి రాజేంద్ర మున్సిపల్ పాఠశాలని తనిఖీ చేసి మధ్యాహ్నం భోజనం నాణ్యతగా అందించేలా చూడాలని విద్యార్థులు తల్లిదండ్రులు కోరుతున్నారు.

### వైసిపిపై అసంతృప్తితోనే

# పార్టీని వీడుతున్న ఎమ్మెల్యేలు

- సుప్రీంకోర్టు తీర్పు జగన్ రెడ్డి ప్రభుత్వానికి చెంపపెట్టు
- కదిరి టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి కందికుంట వెంకటప్రసాద్

**కదిరి, మేజర్ న్యూస్ :**

వైఎస్‌ఆర్సిపి పట్ల ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత ఉందని, ఓవైపు ఎమ్మెల్యేలను సర్వేల పేరుతో టికెట్ల కేటాయించకపోవడంపై అసంతృప్తి వ్యక్తం చేస్తూ వైసిపి ఎమ్మెల్యేలు, ఎంపీలు, ఎమ్మెల్సీలు పార్టీని వీడుతున్నట్లు కదిరి టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి కందికుంట వెంకటప్రసాద్ పేర్కొన్నారు. మంగళవారం టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి కందికుంట మాట్లాడుతూ టిడిపి అధినేత చంద్రబాబు నాయుడు పై పెట్టిన అక్రమ కేసుల్లో ఒకటైన నిరూపించగలిగారా?.. ఇన్నర్ రింగ్ రోడ్ కేసులో జగన్ రెడ్డి ప్రభుత్వానికి ఎదురు దెబ్బ తగిలిందన్నారు. చంద్రబాబు ముందస్తు బెయిల్ రద్దు చేయాలని ప్రభుత్వం వేసిన పిటిషన్ ను సుప్రీం కోర్టు కొట్టివేసిందని పేరు. చంద్రబాబు నాయుడుని ఇబ్బంది పెట్టాలని చూస్తున్న ఈ జగన్ రెడ్డి ప్రభుత్వానికి సుప్రీంకోర్టు తీర్పు ఓ చెంపపెట్టు అని పేర్కొన్నారు. అధికార గర్వంతో సీఎం, అండ్ కో పెట్టిన కేసులు తప్పుడివి అని సుప్రీంకోర్టు తీర్పుతోవెల్లడైందన్నారు. ఐఆర్‌ఆర్ కేసులో సహ నిందితులపై ఉన్న ఉత్తర్వులు చంద్రబాబుకూ వర్తిస్తాయన్న సుప్రీంకోర్టు స్పష్టం చేసినట్లు తెలిపారు. ప్రతిపక్ష నాయకుల మీద తప్పుడు కేసులు పెడుతూ ప్రజా ధనాన్ని దుర్వినియోగం చేస్తోం దని విమర్శించారు. అక్రమ కేసులు పెట్టి వాటిని రాజకీయ ప్రయోజనాలకు వాడు కోవాలని చూస్తు న్నారు. వైసిపి ప్రభుత్వ వైఫల్యాలను రా.. కదలిరా.. ద్వారా చంద్రబాబునాయుడు ఎత్తి చూపుతునట్లు తెలిపారు.



చంద్రబాబు నాయుడు సభలకు హాజరైన ప్రజానికాన్ని చూస్తే అర్థం అవుతుందన్నారు. దేశంలో మహిళలపై నేరాల్లో ఆంధ్రప్రదేశ్ 6వ స్థానం లో ఉందని, ఏపీలో ప్రతి రోజు కనీసం 70 కేసులు నమోదవు తున్నాయి. ఆంధ్రప్రదేశ్ లో రైతుల ఆత్మహ త్యలు ఎక్కువ య్యాయని, ఇతర రాష్ట్రాలతో పోలిస్తే రైతులపే రుణభారం ఏపీ రైతులపైనే ఎక్కు వగా ఉందన్నారు. చంద్రన్న బీమా, వ్యవ సాయ రాయితీలు, విదేశీ విద్యాతో పాటు తెలుగుదేశం పార్టీ అధికారంలో ఉన్న పుడు ప్రవేశపెట్టిన మరో 100 పథకాలను సైతం తొలగించారని విమర్శించారు. సీఎం ఓటమిని ఇప్పటికి ఒప్పుకున్నారని, ఒకప్పుడు 'వై నాట్ 175' అనే వ్యక్తి ఇటీ వల ఇండియా టుడే ఇంటర్వ్యూలో ఓడిపో యిన తప్పు లేదని అన్నారు. ఈ ముఖ్య మంత్రి పాలనలో చెత్త పరిపాలనలో రాష్ట్రం 13 లక్షల కోట్ల అప్పు లు చేసినట్లు ఆరోపించారు. వైసీపీపై అసం తృప్తితో ఎమ్మెల్యేలు, ఎంపీలు, ఎమ్మెల్సీలు పార్టీని వీడుతున్నారని, వైసిపిలో తన ఆధిపత్యాన్ని కాపాడుకోవడానికి ఎమ్మెల్యేలను, ఎమ్మెల్సీలు పక్కన పెడుతున్నట్లు ఆరోపించారు. ప్రజుఖల ఈ ప్రభుత్వంతీరు పైన సంతృప్తిగా లేరని, వైఎస్ఆర్సిపి పార్టీ ఈసారి బంగా ళాఖాతంలో కలిసి పోవడం ఖాయమన్నారు.



# వ్యక్తి దారుణ హత్య

### అక్రమ సంబంధమే కారణమా?

### నగర శివారులోని బాలాజీ విల్లాస్ సమీపంలో ఘటన

మిగతా 2లో

## సమగ్ర శిక్ష కార్యాలయంలో గాంధీ వర్ధంతి



**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ :** నగరంలోని జిల్లా సమగ్ర శిక్ష కార్యాలయంలో గాంధీ వర్ధంతి ని మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సమగ్ర శిక్ష అడిషనల్ ప్రాజెక్టు కోఆర్డినేటర్ వరప్రసాద్ రావు, కార్యాలయ అధికారులు, సిబ్బంది గాంధీ చిత్రపటానికి వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జాతిపిత గాంధీ దేశం కోసం త్యాగం ఒక్కరు స్మరించుకోవాలి అన్నారు. ఆయన ఆశయాలను సిద్ధాంతాలను పాటించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆఫీస్ పర్యవేక్షకుడు ప్రదీప్, ఏఎం ఓ చంద్రశేఖర్ రెడ్డి , జిసిడిఓ మహేశ్వరి , ఏఎస్ఓ రాంప్రసాద్ రెడ్డి ,సీఎం ఓగోపాలకృష్ణ, అసిస్టెంట్ ఏఎంఓ మాధవరెడ్డి,చంద్రమోహన్ రెడ్డి, అసిస్టెంట్ అలెస్కో కే గోవింద్ రెడ్డి, గురుముని కృష్ణ, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## మహాత్మ గాంధీ వర్ధంతి



**యాడికి, మేజర్ న్యూస్ :** యాడికి మండల కేంద్రంలోని మన జాతిపిత మహాత్మా గాంధీ వర్ధంతి సందర్భంగా మంగళవారం ఆర్యవైశ్య సంఘం వారి ఆధ్వర్యంలో స్థానిక మెయిన్ బజార్ లో ఉన్న మహాత్మా గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ రోజు మన గాంధీని గాడ్సే కాల్చి చంపిన రోజు అని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో బంగారు బాల విశ్వనాథ్, బద్రీనాథ్, ఆదిత్య, పవను రాము, గంగ, శేఖర్‌తో పాటు తదితరులు పాల్గొన్నారు.

## సిపిఐ నుండి 20 కుటుంబాలు వైసీపీలో చేరిక



**యాడికి, మేజర్ న్యూస్ :** యాడికి మండల కేంద్రంలోని మంగళవారం సిపిఐ పార్టీ నుండి వైసీపీలోకి 20 కుటుంబాలు చేరాయి. తాడిపత్రి ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి సమక్షంలో మంగళవారం వైసీపీ కార్యాలయంలో 20 కుటుంబాలు చెందిన నబి రసూల్ బైక్ రెడ్డి లీలావతి రసూల్ బి సుబ్బలక్ష్మి తో పాటు వారి కుటుంబాలను మిమ్మల్ని పెద్ద రెడ్డి పార్టీ కండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు. అనంతరం వారు మాట్లాడుతూ జగన్ మోహన్ రెడ్డి చేస్తున్న అభివృద్ధి పలాలు నవరత్నాలు వంటి కార్యక్రమాలకు ఆకర్షితులై పార్టీలకు చెందినట్లు వారు తెలిపారు. ఇందులో మండల కన్వీనర్ బొంబాయి రమేష్ నాయుడు, పంచ కట్టు వెంకటరామిరెడ్డి, కొట్టే వెంకట్రామిరెడ్డి, అవుకు రాజు, రామ్మోహనం, కాసా చంద్రమోహన్ తో పాటు వైసిపి నాయకులు పాల్గొన్నారు.

## కుష్టు వ్యాధిపై విస్తృత అవగాహన



**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** కుష్టు వ్యాధి ఒకరి శాపంతోనో, గత జన్మ పాపం వలనో, ఇతరత్రా కర్మ ఫలం వలనో రాదని, లెప్రె అనే మైక్రో బాక్టీరియా వలన సమాజంలో ఎవరికైనా కుష్టు వ్యాధి సో కవచ్చని వైద్యాధికారి, డాక్టర్ ఎన్. సర్దార్ వలి, డిపియంఓ తిప్పే స్వామి అవగాహన కల్పించారు. మహాత్మా గాంధీ వర్ధంతిని పురస్కరించుకొని మంగళవారం నియోజకవర్గ పరిధిలోని వజ్రకరూర్ మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో స్పర్శ ( లెప్రసీ) పక్షోత్సవాల సందర్భంగా కుష్టు వ్యాధిపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ సర్దార్ వలి వైద్య ఆరోగ్య సిబ్బందితో కలిసి గాంధీ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. దేశంలో కుష్టు వ్యాధిని సమూలంగా నిర్మూలించాలన్న మహాత్ముడు కన్న కలలను సాకారం చేయాలన్న లక్ష్యంతో 2024 జనవరి 30 నుంచి 2024 ఫిబ్రవరి 13 వరకు మండల వ్యాప్తంగా అన్ని సచివాలయాల్లో కుష్టు వ్యాధిపై అవగాహన కల్పిస్తున్నట్లు తెలిపారు. వ్యాధి బాధితులను గుర్తించి, వారికి అవసరమైన చికిత్స అందించే విధంగా చర్యలు తీసుకుంటున్నట్లు గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో హెల్త్ ఎడ్యుకేటర్ సత్యనారాయణ, ఆరోగ్య విస్తరణ అధికారి పి. గురు ప్రసాద్, హెల్త్ సూపర్వైజర్లు బి. నాగ శంకర్, యం. సుశీలమ్మ, ఏఎన్ఎం, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## మూఢనమ్మకాలు, బాల్యవివాహాలపై అవగాహన కల్పించిన విద్యార్థులు



**కుందుర్పి, మేజర్ న్యూస్ :** నేటి కంప్యూటర్ సమాజంలో మూఢనమ్మకాలు, బాల్యవివాహాలపై కుందుర్పి జూనియర్ కళాశాల విద్యార్థులు కరిగానపల్లి గ్రామ ప్రజలకు అవగాహన కల్పించారు. మండల పరిధిలోని కరిగానపల్లి గ్రామంలో కుందుర్పి జూనియర్ కళాశాల ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి ఉమామహేశ్వర ఆధ్వర్యంలో వారం రోజులు పాటు ఎన్ఎస్ఎస్ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. అందులో భాగంగా 5వ రోజు మంగళవారం కళాశాల విద్యార్థులు గ్రూపులుగా ఏర్పడి గ్రామంలోని ప్రజలను కలుసి నేటి కంప్యూటర్ సమాజంలో మూఢనమ్మకాలు, బాల్యవివాహాలు, పెచ్చరిల్లిపోతున్నాయని, అవి జరగడం వల్ల ప్రజలకు జరిగే అనర్థాలపై వారికి అవగాహన కల్పించారు. సైబర్ నేరగల వల్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రోగ్రాం అధికారి ఉమామహేశ్వర్, కళాశాల అధ్యాపకులు మారుతి, గ్రామ ప్రజలు విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

# వ్యక్తి దారుణ హత్య

**అనంతపురం క్రైం, మేజర్ న్యూస్, జనవరి 30**

నగర శివారులోని కళ్యాణదుర్గం బైపాస్ రోడ్డులో ఉన్న బాలాజీ విల్లాస్ సమీపంలోని బయలు ప్రాంతంలో గార్లదిన్నె మండలం జంబులదిన్నె గ్రామానికి చెందిన రాజేష్ నాయక్ (25) అనే వ్యక్తి మంగళవారం తెల్లవారుజామున దారుణ హత్యకు గురయ్యాడు. అతనిని కత్తితో అత్తి కిరాతకంగా గొంతు మెడ గుండెపై విచక్షణారహితంగా దాడి చేసి హత్య చేసినట్లు స్థానికులు గుర్తించారు. దీంతో సమాచారాన్ని పోలీసులకు అందించారు. గార్లదిన్నె మండలం జంబుల్దిన్నె గ్రామానికి చెందిన రాజేష్ నాయక్ నగరంలో ఫాస్ట్ ఫుడ్ సెంటర్లలో, ఆటో నడుపుతూ, ఇతర పనులు చేసుకుంటూ గత కొన్నేళ్లుగా నగర శివారు ప్రాంతంలో ఉంటూ జీవిస్తున్నాడు. మనస్పర్ధల కారణంగా అతని భార్య ఆరు నెలల క్రితం పుట్టింటికి వెళ్లిపోయింది. అతను గత ఆదివారం నుంచి ఇంటికి రాలేదని వారి కుటుంబ సభ్యులు తెలియజేశారు. అతనిని అతని స్నేహితుడు బెస్త ఆంజనేయులు గత రెండు రోజుల నుంచి మద్యం తాగించి అతని వెంట తిప్పుకున్నాడని వారి బంధువులు తెలిపారు. ఈ నేపథ్యంలో సోమవారం అర్ధరాత్రి వరకు అక్కడే మద్యం సేవించారని, మంగళవారం తెల్లవారుజామున బాలాజీ విల్లాస్ సమీపంలో చలిమంట వేసుకొని మద్యం సేవించినట్లు ఆనవాళ్లు ఉన్నాయని స్థానికులు తెలిపారు. పూటుగా మద్యం తాగిన అనంతరం అతనిపై విచక్షణారహితంగా దాడి చేసి హత్య చేసినట్లు పోలీసులు ప్రాథమిక నిర్ధారణకు వచ్చారు. అటువైపుగా వెళ్తున్న స్థానికులు మృతదేహాన్ని గుర్తించి పోలీసులకు సమాచారం అందించడంతో విషయం తెలిసింది. దీంతో సంఘటన స్థలానికి చేరుకున్న సిఐ రామకృష్ణారెడ్డి తన సిబ్బందితో సంఘటన స్థలంలో ఆనవాళ్లను పరిశీలించారు. ఈ సంఘటనకు సంబంధించి పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలోని మార్చురీకి తరలించారు.

### అక్రమ సంబంధమే కారణమా

ఈ దారుణ హత్యకు సంబంధించి అక్రమ సంబంధమే ప్రధాన కారణమా అనే అనుమానాలు పెద్ద ఎత్తున వ్యక్తం అవుతున్నాయి. మృతుడు అతని స్నేహితుని భార్యతో చనువుగా ఉన్నాడని విషయం తెలుసుకున్న నిందితుడు అతనిని రెండు రోజుల నుంచి తన వెంట తిప్పుకున్నాడని వారి కుటుంబ సభ్యులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. అతని తన స్నేహితులతో కలిసి హత్య చేసి ఉంటాడని అంటున్నారు. అయితే ఈ దారుణ హత్య ద్వారా అతనిని విచక్షణారహితంగా దాడి చేయడంపై వారి కుటుంబ సభ్యులు కన్నీరు మున్నీరుగా విలపించారు. ఏళ్ల తరబడి నుంచి అనంతపురంలో పనులు చేసుకుంటూ జీవిస్తున్న అతనిపై ఇంత క్రూరంగా వ్యవహరించి హత్య చేయడంపై వారు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేస్తున్నారు. నిందితులను కఠినంగా శిక్షించాలని వారి కుటుంబ సభ్యులు బంధువులు కోరుతున్నారు.

## ఆర్డిటి ఆధ్వర్యంలో చిన్నారులకు పోటీలు



**యాడికి, మేజర్ న్యూస్ :** యాడికి మండల కేంద్రంలో మంగళవారం క్లస్టర్ లెవెల్ క్విజ్ ఆర్‌డిటి వారు నిర్వహించారు. ఇందులో 10 టీములు 40 మంది చిన్న చిన్నారులు పాల్గొన్నారు. ఈ క్విజ్ పోటీల్లో గెలుపొందిన మొదటి బహుమతి యాడికి పిన్నేపల్లి చిన్నారులు గెలుపొందారని, గెలుపొందిన వారు వచ్చే నెల 8వ తేదీ ఏరియా స్థాయి తాడిపత్రిలో జరిగే ఫెస్టివల్ పోటీల్లో పాల్గొనడం జరుగుతుందని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్డిటి ఆంజనేయులు నాగప్ప సీఈఓలు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## సెర్ప్ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలి

### ఉద్యోగుల జిల్లా జాయింట్ యాక్షన్ కమిటీ నాయకులు



**శెట్టూరు, మేజర్ న్యూస్ :** సెర్ప్ ఉద్యోగులను క్రమబద్ధీకరించి కనీస వేతనాలు చెల్లించాలని ఉద్యోగుల జిల్లా జాయింట్ యాక్షన్ కమిటీ కన్వీనర్లు బి మల్లికార్జున, శ్రీరాములు, ప్రధాన కార్యదర్శి రామానంద్ జేఏసీ కన్వీనర్ సుభద్రమ్మ మాట్లాడుతూ సెర్ప్ ఉద్యోగులు తమ న్యాయమైన డిమాండ్లు పరిష్కరించి రెగ్యుల రైజేషన్ చేసి పే స్కేల్ అమలు చేయాలని పేర్కొన్నారు. రాష్ట్రవ్యాప్తంగా పనిచేస్తున్న 4586 మంది సెర్ప్ ఉద్యోగులు గత 28 సంవత్సరాలుగా పనిచేస్తూ ప్రభుత్వం నిర్వహించే అన్ని కార్యక్రమాలను జగనన్న తోడు జగనన్న చేయూత వైయస్సార్ ఆసరా సున్నా వడ్డీ జగనన్న పాలవెల్లువ నాడు నేడు వంటి అనేక కార్యక్రమాలు చేస్తూ మహిళా సంఘాలను ఆర్థికంగా బలోపేతం చేసి ప్రపంచస్థాయిలో గుర్తింపు తీసుకుని రావడంలో సెర్ప్ ఉద్యోగులు అయినటువంటి మేము ఎంతో కృషి చేశామని అన్నారు. ఉద్యోగ బాధ్యతలు నిర్వహిస్తూ ఎంతోమంది సెర్ప్ ఉద్యోగులు ప్రాణాలు కోల్పోయిన ఎటువంటి ఆర్థిక భరోసా లేక ఉద్యోగుల కుటుంబాలు రోడ్డున పడ్డాయని గత నాలుగు సంవత్సరాల నుండి ప్రభుత్వానికి ఎన్నిసార్లు మా వినతి పత్రాలు ఇచ్చిన మాకు ఎటువంటి న్యాయం చేయలేదని ఉద్యోగ సంఘాల నాయకులు ఆవేదన వెల్లబుచ్చారు ఉద్యోగ విరమణ వయస్సు 62 ఏళ్లకు పెంచాలని కారుణ్య నియామకాలు చేపట్టాలని కోరారు. తమ న్యాయబద్ధమైన సమస్యలను ప్రభుత్వం గుర్తించి వెంటనే న్యాయం చేయాలని తెలిపారు. ఇప్పటికైనా స్పందించకపోతే ఉద్యోగులు ఆందోళన ఉధృతం చేస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు ఇప్పటికైనా తమ న్యాయమైన డిమాండ్లపై స్పందించి తమను రెగ్యులరైజ్ చేయాలని కోరారు అంతేకాకుండా హెచ్‌ఆర్ పాలసీ అమలు చేసి రూల్ ఆఫ్ రిజర్వేషన్ కల్పించి గ్రాట్యుటీ అమలు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో సెట్టూరు ఏపీఎం కె సద్దానప్ప, కుందుర్పి ఏపిఎం హుస్సేన్, బ్రహ్మస ముద్రం ఏపిఎం నీలమణి, కంబదూరు ఏపీఎం బి రాజశేఖర్, కళ్యాణదుర్గం ఏపిఎం రామ్మూర్తి, బెలుగుప్ప ఏపిఎం ఆంజనే యులు, జిల్లాలోని సీసీ లు ఎల్‌సిలు, ఎంఎస్ సిసి లు తదితరులు పాల్గొన్నారు.

## 132 కె.వి విద్యుత్ సబ్ స్టేషన్ విధులపై

### పాలిటెక్నిక్ విద్యార్థులకు అవగాహన



**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని చిన్న ముష్టూర్ 132 కె. వి విద్యుత్ సబ్ స్టేషన్ ను పాలిటెక్నిక్ విద్యార్థులతో కలిసి అసిస్టెంట్ ఇంజనీర్ వనిత క్షేత్రస్థాయిలో సందర్శించి అక్కడ నిర్వర్తించే విధుల పట్ల వారికి అవగాహన కల్పించారు. మంగళవారం ప్రభుత్వ పాలిటెక్నికల్ కళాశాలలో నాల్గవ సెమిస్టర్ చదువుతున్న 28 మంది విద్యార్థులతో కలిసి అసిస్టెంట్ ఇంజనీర్ ఈ ఈ ఈ శాకాధిపతి వై. సురేష్ బాబుతో కలిసి విద్యుత్ సబ్ స్టేషన్‌ను పరిశీలించారు. ఈ సందర్భంగా అసిస్టెంట్ ఇంజనీర్ వనిత సబ్ స్టేషన్ లో పలు రకాల పరికరాలు, వాటి ఉపయోగాలపై అవగాహన కల్పించారు. సబ్ స్టేషన్ లేఅవుట్, విద్యుత్ తీగల తో వచ్చే లోపాలు, ట్రాన్స్ఫార్మర్స్, రక్షణ పరికరాలు, బ్యాటరీల అనుసంధానం, మీటరింగ్ తదితర అంశాల పట్ల దిశా నిర్దేశం చేశారు. విద్యార్థులు పరిశ్రమలను సందర్శించి అక్కడ ఇంజనీరింగ్ పనులపై అవగాహన పెంచుకోవాలని సూచించారు. విద్యార్థులకు అవగాహన కల్పించిన అసిస్టెంట్ ఇంజనీర్ వనితకు ఈ ఈ ఈ శాఖ అధిపతి వై సురేష్ బాబు ధన్యవాదములు తెలిపారు. పాలిటెక్నిక్ విద్యార్థులతో కలిసి అసిస్టెంట్ ఇంజనీర్ ను శాలువతో పూలమాలలు వేసి ఘనంగా సత్కరించారు.

## ఇంటింటికి ప్రామాణిక సర్వేలో మొక్కలు పంపిణీ



**కుందుర్పి, మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని కరిగానపల్లి గ్రామంలో మంగళవారం ఇంటింటికి మొక్కను పంపిణీ చేసి ప్రామాణికసర్వే నిర్వహించినట్లు జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ కృష్ణమూర్తి, ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ ఉమామహేశ్వర్ ఒక ప్రకటనలో తెలిపారు. గ్రామంలో వారం రోజుల నుండి జరుగుతున్న ఎన్ఎస్ఎస్ కార్యక్రమంలో భాగంగా మంగళవారం నాడు ఇల్లుఇల్లు తిరిగిన కళాశాల విద్యార్థులు ప్రతి ఇంటికి ఒక మొక్కనిచ్చి మొక్కను పెంచుకోవాలని దాని ఉపయోగాన్ని తెలియజేస్తూ ప్రామాణిక సర్వే నిర్వహించారు. గ్రామంలో మొత్తం 0-17 వయసువారు 565 మంది, 18-59 వయసువారు 767మంది, 60 సంవత్సరాలు పైన ఉన్నవారు 141మంది కాగా, పురుషులు749, మహిళలు 724గా గుర్తించారు.

## బీటెక్ విద్యార్థికి లాప్టాప్ అందించిన సక్షమ్ ప్రతినిధులు



**కుందుర్పి, మేజర్ న్యూస్ :** మదనపల్లి విశ్వం కాలేజీలో బీటెక్ ద్వితీయ సంవత్సరం చదువుతున్న విద్యార్థి చాపిరి దివ్యకు లాప్‌టాప్‌ను సక్షమ్ జిల్లా కార్యదర్శి మల్లికార్జున, అడ్వికేట్ అరుణ్, చైతన్య చేతుల మీదుగా అందిచారు. ఈ కార్యక్రమంలో అనుమేస్, దివ్యాంగ సభ్యులు వెంకటేష్, మరిస్వామి, శ్రీనివాసులు, చెన్నమలప్ప, రంగనాథ తదితరులు పాల్గొన్నారు.

# కౌంటింగ్ కేంద్రాల పరిశీలన

మొదటి పేజీ తరువాయి

రెండు కిలోమీటర్ల కంటే ఎక్కువ నడవరాదని ఉద్దేశంతో పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేయడానికి కార్యచరణ ప్రణాళికలు అమలు చేయుచున్నామని తెలిపారు. కౌంటింగ్ కేంద్రాలలో మంచి వెలుతురు ఉండే విధంగా ఏర్పాట్లు చేయడానికి అవసరమైన కేంద్రాలు గుర్తించడానికి ఈరోజు క్షేత్రస్థాయిలో జిల్లాలో కౌంటింగ్ కేంద్రాలను పరిశీలించడం జరిగింది అని కలెక్టర్ పేర్కొన్నారు. గురుకుల ఉన్నత పాఠశాలకు, గ్రౌండ్ ఫ్లోర్, ఫస్ట్ ఫ్లోర్, సెకండ్ ఫ్లోర్ పరిశీలించారు. గోరంట్ల పట్టణంలోని న్యూ మాంటోరియ స్కూలును పరిశీలించారు, మూడు నియోజకవర్గాలకు సంబంధించి రిసెప్షన్ సెంటర్, మరియు కౌంటింగ్ కేంద్రాలు ఇక్కడ ఏర్పాటు చేయడానికి స్థలాన్ని పరిశీలించుచున్నామని, అలాగే లేపాక్షి నందు మూడు నియోజకవర్గాలకు సంబంధించి కౌంటింగ్ కేంద్రాలకు స్థలాలను పరిశీలించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆయా మండలాల తహశీల్దార్లు, లేపాక్షి బాబు, గోరంట్ల రంగనాయకులు, ఎన్నికల డిప్యూటీ తహశీల్దార్లు, డీఎస్పీలు, తదితరులు పాల్గొన్నారు.

## నూతన కమిషనర్ గా షేక్ మాలిక్ బాధ్యతల స్వీకరణ

రాయదుర్గం టౌన్ న్యూస్ : పురపాలక సంఘం నూతన కమిషనర్ గా షేక్ మాలిక్ మంగళవారం బాధ్యతలు స్వీకరించారు.



తర్వాత మున్సిపల్ చైర్ పర్సన్ శిల్పను మర్యాదపూర్వకంగా కలిశారు. చైర్ పర్సన్ పోరాళ్ళు శిల్ప ను శాలువా, పూలమాలతో కమీషనర్ సన్మానించారు. ఈ కార్యక్రమం లో మునిసిపల్ వైస్ చైర్మన్ వలిబాష , కౌన్సిలర్లు పోరాళ్ళు గోవిందరాజులు, కో ఆప్షన్ మెంబెర్ నజీర్, శ్రీనివాసులు , వైసిపి నాయకులు పోరాళ్ళు శివ, పట్టణ కన్వీనర్ అరవా శివప్ప వార్డు ఇంచార్జు శ్రీరామరెడ్డి, నిజాముద్దీన్, భీమనపల్లి దివాకర్, బషీర్, గోల్డ్ ఇస్మాయిల్, రామాంజనేయులు నాయకులు సురేష్ , బాబు తదితరులు పాల్గొన్నారు.

## పదవ తరగతిలో ఏ ఒక్క విద్యార్థి ఫెయిల్ కాకూడదు

### సాంఘిక సంక్షేమ శాఖ జెడి మధుసూదన్ రావు



అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ : సాంఘిక సంక్షేమ వసతి గృహాల్లోని ఏ ఒక్క పదవ తరగతి విద్యార్థి పబ్లిక్ పరీక్షల్లో ఫెయిల్ కాకూడదని, పరీక్షల సమయం దగ్గర పడుతోందని వార్డెన్లు విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని సాంఘిక సంక్షేమ శాఖ జేడి మధుసూదన్ రావు తెలియ జేశారు. మంగళవారం పెన్నార్ భవన్ లోని సమావేశ భవనంలో ఆయన జిల్లా సాంఘిక సంక్షేమ శాఖ ఏఎస్ డబ్ల్యూవోలు, వార్డెన్ లతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వార్డెన్లు తప్పనిసరిగా డ్యూటీ సమయంలో వసతి గృహంలో ఉండాలని, పదవ తరగతి విద్యార్థులకు ప్రత్యేక స్టడీ అవర్స్, విద్యార్థులు ఎలా చదువుతున్నారు, ఎవరు వెనుకబడి ఉన్నారు అనే అంశాలపై ప్రత్యేక శ్రద్ధ చూపాలన్నారు. సాంఘిక సంక్షేమ వసతి గృహాల్లో పది ఫెయిల్ అయిన విద్యార్థులు జీరో ఉండాలని సూచించారు. అనంతరం గణతంత్ర వేడుకల్లో ఉత్తమ అధికారి అవార్డు అందుకున్న జెడి మధుసూదన్ రావును ఏ ఎస్ డబ్ల్యూ వోలు, వార్డెన్ అసోసియేషన్ నాయకులు శాలువా కప్పి పుష్ప గుచ్చాలు అందజేసి సన్మానిం చారు. ఈ కార్యక్రమంలో ఏ ఎస్ డబ్ల్యూ ఓ లు, వార్డెన్లు, సిబ్బంది పాల్గొన్నారు.

## జగనన్న సంక్షేమ పథకాలే.. విజయానికి సోపానాలు

- ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మావతి.

- పాల్గొన్న సమన్వయకర్త యం. వీరాంజనేయులు.



బుక్కరాయసముద్రం మేజర్ న్యూస్ : ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి పార్టీలకు అతీతంగా ప్రజలకు అందించిన సంక్షేమ పథకాలు వైఎస్సార్సీపీ విజయానికి సోపానాలని ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మావతి అన్నారు. పుట్లూరు మండలం మడుగుపల్లి గ్రామంలో డా.వైయస్సార్ రైతు భరోసా కేంద్రం, వైయస్సార్ విలేజ్ క్లినిక్, అలాగే ఎల్లుట్ల గ్రామంలో గ్రామ సచివాలయం, డా.వైయస్సార్ రైతు భరోసా కేంద్రం, వైయస్సార్ విలేజ్ క్లినిక్ ల నూతన భవనాలను ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మావతి ప్రారంభించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ...గత టిడిపి ప్రభుత్వం అభివృద్ధిని విస్మరించిందని, అప్పట్లో ఏవైనా పథకాలు వర్తించాలంటే జన్మభూమి కమిటీల చుట్టూ ప్రదక్షిణలు చేయాల్సిన పరిస్థితి ఉండేదని, వైయస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వంలో చరిత్రలో లేని విధంగా పెద్ద ఎత్తున సంక్షేమం, అభివృద్ధి అందించామన్నారు. జగనన్న పాలనను చూసి ఓటమి భయంతో ప్రతిపక్షాలు కూటములుగా వస్తున్నాయని, వాటిని తిప్పికొడుతూ రాబోయే ఎన్నికలలో జగనన్నని మరోసారి ముఖ్యమంత్రి చేసుకుందామని కోరారు. ఈ కార్యక్రమంలో చైర్మన్, ప్రజాప్రతినిధులు, మండల నాయకులు, మండల అధికారులు, వైఎస్ఆర్సీపీ నాయకులు, కార్యకర్తలు, వాలంటీర్లు, తదితరులు పాల్గొన్నారు.

# రైతులకు అండగా ఉంటాం.. : గౌని ప్రతాప్ రెడ్డి



రాయదుర్గం, మేజర్ న్యూస్ : రాయదుర్గం నియోజకవర్గంలోని రైతులు పడుతున్న కష్టాలను చూసి రైతులకు అండగా ఉండడానికి కొరకు నూతన రైతు రక్షణ సంఘాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు రాయదుర్గం వినాయక ఉత్సవ ప్రెసిడెంట్, ప్రముఖ అడ్వకేట్ గౌని ప్రతాపరెడ్డి అన్నారు. రాయదుర్గం రూరల్ పరిధిలోని బాగినాయక హళ్లి గ్రామంలో మంగళవారం రైతులతో సమావేశం ఏర్పాటు చేసి, అనంతరం రైతులను ఉద్దేశించి గౌని ప్రతాపరెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం రైతులకు పతిష్టాత్మకంగా రైతు భరోసా కేంద్రాలను రైతులకు అందుబాటులో తెచ్చిందన్నారు. రైతు భరోసా కేంద్రం నుండి మట్టి నమూనాలను సేకరించి ల్యాబ్ ద్వారా పలు గ్రామాలలో రైతుల పొలాలలో పెద్ద ఎత్తున నమూనాలు తీసుకోలేదని గ్రామాలలో ఒకరో ఇద్దరో రైతులను పొలాలు మాత్రమే నమూనాలను తీసుకోవడం చాలామంది రైతులకు నష్టం జరుగుతుందన్నారు. రాయంపల్లి గ్రామ సమీపంలో చెరువులో చాలా రోజుల నుండి నీరు నిల్వ ఉండట్లేదని చెరువు కింద సాగు చేసే వ్యవసాయ పంటలు పండించే రైతులు దశాబ్దాలకు నష్టపోతున్నారని, కనీసం ప్రజాప్రతినిధులు నష్టపోయిన రైతులను గుర్తించి ప్రభుత్వం నుండి ఆర్థిక సహాయం అందించి రైతులకు అండగా నిలబడకుండా చూసి చూడట్లు వ్యవహరిస్తూ రైతులను తుంగలోకి తొక్కుతున్నారని ఆయన మండిపడ్డారు. రైతులు సుభిక్షంగా ఉంటే రాష్ట్రం సుభిక్షంగా ఉంటుంది ప్రజల సుభిక్షంగా ఉంటుందన్నారు. పదిమందికి అన్నం పెట్టే రైతు అప్పుల బాధలో కూరుకుపోయి నష్టపోతున్న ప్రజా ప్రతినిధులు పట్టించుకోకపోవడం దుర్మార్గ చర్యని అన్నారు. రైతుల కోసం రైతు రక్షణ సంఘం ఏర్పాటుచేసి రైతులను పార్టీలకు అతీతంగా వ్యవసాయానికి సంబంధించిన ప్రతి విషయాన్ని రైతులకు తెలియజేస్తూ ఉత్తేజపరచాలని ఒక ఉద్దేశంతో రైతు సంఘాలను ఏర్పాటు చేస్తున్నామన్నారు. రాయదుర్గం నియోజకవర్గం లోని రైతులకు ఎప్పుడు అండగా ఉంటానని రైతులకు ఏ కష్టం వచ్చినా నా దృష్టికి తీసుకురావాలని ఆయన బాగి నాయకనహళ్లి రైతులకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో తిప్పే స్వామి, ఈడిగ గోపాలప్ప, కావలి శివన్న లక్ష్మీపతి రాజు జనార్ధన అనంతరాజు భీమప్ప సిద్దప్ప జైరాం సురేష్ రాజశేఖర్ తిప్పేస్వామి అర్జునప్ప బీటీ శ్రీనివాసులు తిప్పేస్వామి ప్రకాష్ హనుమంతు తదితరులు రైతులు పాల్గొన్నారు.

## జగనన్న అడుగు జాడల్లోనే

### జగనన్న మాటకు కట్టుబడుదాం.

### సమన్వయంతో పని చేద్దాం..నా తమ్ముడు వీరాంజనేయులును గెలిపించుకుందాం: ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మావతి.

### నా మీద పెద్ద బాధ్యత పెట్టారు చిత్తశుద్ధితో పని చేస్తాను: వీరాంజనేయులు

బుక్కరాయసముద్రం మేజర్ న్యూస్ : సామాజిక సమీకరణలో భాగంగా జగనన్న నిలబెట్టిన అభ్యర్థిని సమన్వయంతో కలిసికట్టుగా మనమందరం పనిచేసి గెలిపించుకుందామని వైఎస్సార్సీపీ నాయకులకు, కార్యకర్తలకు ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మావతి పిలుపునిచ్చారు. అనంతరంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఆమె విలేకరుల సమావేశం నిర్వహించారు.

**ఎమ్మెల్యే మాట్లాడుతూ..** తెలుగుదేశం పార్టీ అధికారంలో ఉన్నప్పుడు సమన్వయకర్త ఎం.వీరాంజనేయులు కుటుంబం వైఎస్ఆర్సీపీ తరఫున సర్పంచ్ గా ఎన్నికై అక్కడ ప్రజలకు పార్టీకి సేవలందించారన్నారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి మాటకు కట్టుబడి నా తమ్ముడు వీరాంజనేయులును వైఎస్ఆర్సీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు ఆశీర్వదించాలన్నారు. టిక్కెట్ తనకు ఇచ్చినా ఇవ్వకపోయినా జగనన్న మాటకు కట్టుబడి జగనన్న చేస్తున్న అభివృద్ధిని మరింత బలోపేతం చేయడానికి మాపైన మోపిన నమ్మకాన్ని మేము నిర్వర్తించి వైఎస్ఆర్సీపీ జెండాని నియోజకవర్గంలో ఎగరేస్తామన్నారు. వైఎస్సార్సీపీ పార్టీ ఎమ్మెల్యేగా గెలిచాను పార్టీ నియమాలకు కట్టుబడి ఉంటానన్నారు.

గతంలో జగనన్న పేదల పక్షాన నిలబడినందుకు కాంగ్రెస్ పార్టీ అనేక ఇబ్బందులకు గురిచేసిందన్నారు. కాంగ్రెస్ పార్టీ



కుటుంబంలో కలహాలు నింపడానికి తన సొంత చెల్లెలైన షర్మిలను కూడా కాంగ్రెస్ వైపు తిప్పుకొని కుటుంబంలో చిచ్చు పెట్టారన్నారు. వైయస్ షర్మిలమ్మ కూడా జగనన్న గొప్పతనాన్ని తెలుసుకొని ఎప్పటికైనా తన చెంతకు వస్తుం దన్నారు. తన సొంత చెల్లెలు జగనన్న వైపు లేకపోయి ఉండొచ్చు, ఆంధ్రప్రదేశ్ లోని ప్రతి అక్క చెల్లెమ్మలు జగనన్నను అన్న, తమ్ముడిగా భావిస్తూ తన వెంట ఉన్నారన్నారు. ఎన్నికల సమయం లో ఇలాంటి పార్టీలు వస్తూ పోతూ ఉంటాయని జగనన్నకు మంచే జరుగుతుందన్నారు. నియోజకవర్గంలోని వైఎస్ ఆర్సీపీ నాయకులు కార్యకర్తలు ప్రజలు గతంలో మీరందరూ నన్ను భారీ మెజార్టీతో గెలిపించారు అదేవిధంగా వీరాంజనేయులును కూడా ఆశీర్వదించి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు.

పార్టీ నియోజకవర్గ సమన్వయకర్త వీరాంజనేయులు మాట్లాడుతూ తనపై నమ్మకం ఉంచిన ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి, ఎమ్మెల్యే దంపతులకు ధన్యవాదాలు తెలిపారు. ఒక సామాన్య కార్యకర్తను ఎమ్మెల్యే అభ్యర్థిగా నిలబెట్టే ధైర్యం దమ్ము కేవలం జగనన్నకే ఉందని అన్నారు.

శింగనమల నియోజకవర్గ ప్రజల ఆశీస్సులతో, ఎమ్మెల్యే దంపతుల సహకారంతో నియోజకవర్గ అభివృద్ధికి శక్తి వంచన లేకుండా పనిచేస్తానని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా రైతు విభాగం అధ్యక్షులు యన్.వి నారాయణ, మండల కన్వీనర్ అంకె నరేష్ , ఎస్టీ సెల్ జిల్లా కార్యదర్శి శ్రీనివాస్ నాయక్, మండల కన్వీనర్ వరకూటి కాటమయ్య, గంగరాజు, రామచంద్ర రెడ్డి, నాగలింగా, తదితరులు పాల్గొన్నారు.

## శింగనమలకు ఇండిపెండెంట్‌గా పోటీ చేస్తా సాకే నారాయణస్వామి



శింగనమల మేజర్ న్యూస్ :శింగనమల నియోజకవర్గానికి తాను ఎమ్మెల్యేగా పోటీ చేస్తానని ప్రజలందరూ దీవించి ఓటు వేసి గెలిపించాలని సాకే నారాయణస్వామి ఓటర్లను కోరారు,శింగనమలమండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం మీడియాతో మాట్లాడారు, నియోజకవర్గ వ్యాప్తంగా ఎస్సీ ఎస్టీ,బీసీ, మైనార్టీలు, అధిక సంఖ్యలో ఉన్నారని వారందరూ అభివృద్ధికి నోచుకోక ఎక్కడ వేసిన గొంగళి అక్కడే ఉందన్న చందంగా వారి పరిస్థితి తయారయిందని ఆవేదన వ్యక్తం చేశారు, ఎస్సీ ఎస్టీ, బీసీ, మైనార్టీ,వర్గాలు శింగనమల నియోజకవర్గంలో ఏమాత్రం అభివృద్ధి చెందకపోవడం శోచనీయమన్నారు, ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ వర్గాలను అభివృద్ధి చేసేందుకు నా శా యి శక్తుల కృషి చేస్తానని ప్రజలందరి సహకారంతో ఇండిపెండెంట్ అభ్యర్థిగా పోటీ చేసేందుకు సిద్ధంగా ఉన్నానని తెలిపారు, శింగనమల నియోజకవర్గం లో ఎస్సీ, ఎస్టీ బీసీ మైనార్టీల ఓట్లు అధికంగా ఉన్ననూ చలామణిలో తక్కువ మెజార్టీ లో ఉన్న కాప, కమ్మ కులస్తులు మాత్రమే ఆధిపత్యం చెలాయిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు, వెనుకబడిన నియోజకవర్గాన్ని అన్ని రంగాలుగా అభివృద్ధి చేస్తానని తెలిపారు.

## టిడిపి కార్యాలయంలో గాంధీ వర్ధంతి



రాయదుర్గం టౌన్ న్యూస్ : రాయదుర్గం పట్టణంలో తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో జాతిపిత మహాత్మాగాంధీ 76వ వర్ధంతిని మంగళ వారం ఘనంగా నిర్వహించారు. పట్టణ అధ్యక్షులు పసుపులేటి నాగరాజు తెలుగుదేశం నాయకులతో కలిసి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. వారు మాట్లాడుతూ మహాత్మా గాంధీ బ్రిటిష్ వారిపై స్వాతంత్ర ఉద్యమంలో అహింస వాదంతో భారతదేశానికి స్వాతంత్ర్యం తెచ్చారు అని, స్వాతంత్రం కోసం శాంతియుతంగా ఎన్నో పోరాటాలు చేశారన్నారు , అందరూ మహాత్మా గాంధీ మార్గంలో నడవాలన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ కడ్డిపుడి మహబూబ్ బాషా, మాజీ కౌన్సిలర్ సిద్ధప్ప, సీనియర్ నాయకుడు నాయకుల తిప్పేస్వామి, ఎస్సీ సెల్ జిల్లా ఉపాధ్యక్షులు మల్లికార్జున్, వై వెంకటేశులు, దాసరి సత్తి, ఆటో మల్లేష్, ఆటో వెంకటేష్,ఆర్ బి వంక కృష్ణప్ప, కళ్లెం తిప్పే స్వామి, విజయ్ కుమార్, ప్రహల్లాద, భజంత్రీకృష్ణ, మరియు తదితరులు పాల్గొన్నారు.

## కస్తూర్బా పాఠశాలలో రిజర్వ్ బ్యాంక్ ఆధ్వర్యంలో

# ఎలక్ట్రానిక్ బ్యాంకింగ్ పై అవగాహన



**బెలుగుప్ప, మేజర్ న్యూస్ :** కస్తూర్బా పాఠశాలలో రిజర్వ్ బ్యాంక్ ఉపయోగాలు ఎలక్ట్రానిక్స్ లావాదేవీలు గురించి విద్యార్థులకు రిజర్వ్ బ్యాంక్ అధికారులు మంగళవారం శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంతో సహా దేశంలోని అన్ని బ్యాంకులకు లావాదేవీలు రిజర్వ్ బ్యాంక్ ఆధ్వర్యంలో జరుగుతాయని బ్యాంకులలో ఆన్లైన్ ద్వారా లాభాలు గురించి ఆఫ్ లైన్ ద్వారా సమయం వృధా అవ్వడం గురించి తెలిపారు. ఆన్లైన్ ద్వారా లావాదేవీలు బ్యాంకుకు పోకుండా జరిగిపోతాయని అదే ఆఫ్ లైన్ లో అయితే బ్యాంకుకుపోయి స్లిప్ రాసుకొని లావాదేవీలు చేసుకునే టైము వృధా అవుతుందని అందువల్ల ఆన్లైన్లో లావాదేవీలు నిర్వహించుకోవడం మంచిదన్నారు. 50రూపాయలు ముద్రించుకుని ఒక వ్యక్తి వద్దకు రావడానికి నాలుగు రూపాయలు ఖర్చు అవుతుందని అదే ఆన్ లైన్ ద్వారా బదిలీ చేసుకుంటే రిజర్వాయర్ బ్యాంకులకు నాలుగు రూపాయలు ఆదా చేయడం జరుగుతుందన్నారు. ఇప్పుడు టచ్ ఫోన్ లో ఫోన్ పే ద్వారా గాని గూగుల్ పే ద్వారా గాని నగదు బదిలీ చేసుకోవడం జరుగుతుండదని కానీ ఇప్పుడు ఆధార్ నెంబర్ నుంచి ఆధార్ నెంబర్ కు నగదు బదిలీ చేసుకోవచ్చని తెలిపారు ఫోన్ ద్వారా ఆన్లైన్లో రహస్య నంబర్లను ఎలాగ కోడ్ చేసుకోవాలని విద్యార్థులకు తెలిపారు. అంతేకాక సైబర్ క్రైమ్ ద్వారా జరిగే నష్టాలు గురించి తెలిపారు ఎవరికీ ఆధార్ నంబర్లు గాని అకౌంట్ నెంబర్లు గాని తెలుపకూడదని ఓటిపి వచ్చిందని అడిగితే అలాంటివి కూడా తెలుపకూడదని ఏమన్నా సైబర్ నేరాలు జరిగితే 1930 నెంబర్ కు ఫోన్ చేసి సమాచారం అందించాలని తెలిపారు. విద్యార్థులకు ఎలక్ట్రానిక్ బ్యాంకింగ్ అవగాహన శిక్షణ కార్యక్రమం పై క్విజ్ పోటీలు పెట్టి అందులో గెలపొందిన పదిమందికి బహుమతులు అందించారు. అంతేకాక ప్రతి విద్యార్థి నోట్ బుక్ ఒక ఫైల్, స్కేల్, పెన్ను బహుమతిగా ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో లీడ్ బ్యాంకు మేనేజర్ సత్య రాజన్, ఎంఈఓ మల్లారెడ్డి, ఎస్ ఓ నాగరత్న బాయి, ట్రైనర్ నాగరాజు రిజర్వ్ బ్యాంక్ సిబ్బంది, కస్తూర్బా సిబ్బంది విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ఆడుదామా ఆంధ్ర పోటీల్లో జేఎన్టీయూ విద్యార్థుల ప్రతిభ

### కోకోలో మొదటి స్థానం కైవసం



**అనంతపురం బ్యూరో మేజర్ న్యూస్:** అనంతపురం అర్బన్ "ఆడుదాం ఆంధ్రా" అనే ప్రోగ్రాం నియోజక వర్గ స్థాయి పోటీల్లో (కో కో) పురుషుల విభాగంలో జే ఎన్ టి యు విద్యార్థులు మొదటి స్థానం కైవసం చేసుకున్నారు. ఈనెల 28న జరిగిన ముగింపు పోటీల్లో అనంతపురం మేయర్ చేతుల మీదుగా కప్, మెడల్స్, సర్టిఫికేట్స్ 35,000 రుపాయలు ప్రైజ్ మని తీసుకున్నట్లు క్రీడాకారులు తెలిపారు. టీం మెంబర్స్ కే. పవన్ కుమార్, టి. భవాని , శంకర్, అవినాష్, కే.ప్రవీణ్, పి. వంశీ కృష్ణ, కే. దిలీప్, సూర్య, మరియు సాయితేజ పోటీలలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా (కో కో) ఆటల పోటీలలో గెలుపొందిన విద్యార్థులను ఉపకులపతి ఆచార్య జి.వి.ఆర్. శ్రీనివాస రావు , రెక్టార్ ఆచార్య యం. విజయకుమార్ , కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య యస్.వి. సత్యనారాయణ , స్పోర్ట్స్ కౌన్సిల్ సెక్రటరీ జోజిరెడ్డి అబినందనలు తెలిపారు.



## ఈఆర్సి పబ్లిక్ హియరింగ్‌లో అభ్యంతరాలను పరిగణలోకి తీసుకోవాలి

**అనంతపురం బ్యూరో మేజర్ న్యూస్ :** విద్యుత్ ఎస్ ఈ ఆఫీసులో మంగళవారం జరిగిన ఈఆర్సీ పబ్లిక్ హియరింగ్ లో సిపిఎం జిల్లా కార్యదర్శి వి రాంభూపాల్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా తమ పార్టీ అభిప్రాయాలను, అభ్యంతరాలను మెయిల్ ద్వారా ఈఆర్సీ ఛైర్మన్ కు పంపారు. ఆ కాఫీ ని ఎస్ ఈ ఆఫీసులో డి.ఈ రమేష్, ఎడిఈ (టెక్నికల్) వారికి అందచేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వి రాంభూపాల్ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఓ నల్లప్ప, ఎం బాలరంగయ్య జిల్లా కమిటీ సభ్యులు రామాంజనేయులు రామిరెడ్డి, చంద్రశేఖర్ రెడ్డి, ముస్కిన్, లోకనాథ్, నెట్టుకల్లు పాల్గొన్నారు.





# ఓపీకి తప్పని తిప్పలు

మొదటి పేజీ తరువాయి

ఓపి కోసం ప్రత్యేక కౌంటర్లను ఏర్పాటు చేస్తున్నామని ఉన్నతాధికారులు చెబుతున్నా వాటిని పర్యవేక్షించే వారు లేకపోవడంతో సామాన్య ప్రజలకు రోజురోజుకు అవస్థలు మితిమీరి వ్యవహరించాల్సిన పరిస్థితి నెలకొంది. మొదటి రోజు సినిమాకు దక్కిన టికెట్ వ్యవహారంగా, ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో ప్రతిరోజు ఇదే తంతు కొనసాగుతోంది. వివిధ ప్రాంతాల నుంచి పెద్ద ఎత్తున ఆసుపత్రికి చేరు కుంటున్న వారు ఓపి టికెట్ కోసం ఎటు వెళ్ళాలో తెలియని పరిస్థితుల్లో అక్కడ జనాలను చూసి నిత్యం కొట్టుకునే పరిస్థితి నెలకొంది. గందరగోళంగా ఉండడం ఓపీ వద్ద ప్రాణాల మీదికి తెచ్చుకుంటే తప్ప ఇక్కడ ఓపి దక్కేటట్లు లేదని పలువురు రోగులు వాపోతున్నారు. నిత్యం పర్యవేక్షణ ఉండాల్సిన చోట కనీసం అధికారులు ఆ వైపు కూడా చూడక పోవడంతో ఇక్కడ పరిస్థితి అత్యంత దయనీయంగా మారింది. అధికారుల నిర్లక్ష్యం కాస్త రోగుల పాలిట శాపంగా మారిందని అంటున్నారు.

### ఆరోగ్యశ్రీకి ముడుపులు చెల్లించుకోవాల్సిందేనా?

ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో వైద్యం కోసం వచ్చిన లబ్ధిదారులు ఆయా ఆరోగ్యశ్రీ ద్వారా లబ్ధి పొందాలని చూస్తే అందుకు సంబంధించి అక్కడ మామూళ్లను ఇస్తే తప్ప ఆరోగ్యశ్రీ పడదని హుకుం జారీ చేసినట్లు పెద్ద ఎత్తున ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఇటీవలే ఆయన ఆరోగ్యశ్రీ బాధ్యతలు స్వీకరించినప్పటి నుంచి ఈ వ్యవహారం ఇష్టానుసారంగా కొనసాగుతోందని లబ్ధిదారులు వాపోతున్నారు. మీకేమి ఆరోగ్యశ్రీ కింద ఐదు వేల రూపాయలు పడతాయి 300 నుంచి 500 చెల్లించాల్సిందేనని ఆయన వారిపై ఒత్తిడి తీసుకొస్తున్నారని ఆరోపిస్తున్నారు. అధికారులు పట్టించుకోకపోవడంతో ఈ వ్యవహారం గత కొద్ది రోజులుగా మితిమీరి వ్యవహరిస్తున్నారని ఆరోపి స్తున్నారు. అధికారుల పర్యవేక్షణ లేకపోవడం సంబంధిత అధికారులకు వారు వత్తాసు పలుకుతుండడంతోనే ఈ వ్యవహారం కొనసా గుతుందని ఆరోపణలు గుప్పుమంటున్నాయి. ఇక్కడ విధులు నిర్వహించే ఆ అధికారి గతంలోనూ ఇదే వ్యవహారంతో ఆసుపత్రిని నాశనం చేశారని ఆరో పణలు ఉన్నాయి. వారికి గతంలో ఉన్న అధికారులు అండదండలు ఉండడంతోనే అదే తీరును కొన సాగిస్తున్నారని అంటున్నారు. ఇప్పటికైనా అధికారులు సంబంధిత అధికారులపై చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

## వివాదాస్పదంగా మారిన

# భైరవకొండ రాస్తా

### అక్రమ కట్టడాలు అనుమతించారంటూ కార్యదర్శి పై ఆగ్రహం

### రోడ్డుపై బైఠాయింపు,ఎట్టకేలకు తొలగించిన పంచాయతీ సిబ్బంది





**యాడికి, మేజర్ న్యూస్ :** యాడికి మండల కేంద్రంలో అతి పురాతనమైన భైరవ నాగలింగేశ్వర స్వామి దేవాలయం వెళ్లే రాస్తా వివాదాస్పదంగా మారింది ఒక ముస్లిం యువకుడు భైరవకొండకు వెళ్లే మెట్లపై అక్రమంగా నిర్మాణాలు చేశాడని దీంతో బిజెపి నాయకులు ఆధ్వర్యంలో మంగళవారం రోడ్డుపై కేటాయించారు. దీంతో ట్రాఫిక్కు తీవ్రతరం ఏర్పడడంతో సంఘటన స్థలానికి పోలీసులు చేరుకొని వారికి సర్ది చెప్పే ప్రయత్నం చేశారు వారు ససేమీరా అనడంతో సమస్య తెగేంతవరకు ఇక్కడి నుంచి కదిలేది లేదని భీష్మించుకున్నారు. చివరికి మీ వల్ల ట్రాఫిక్ అంతరాయం కలగకూడదని ఇలా ధర్నాలు చేయాలంటే పోలీసులు అనుమతి ఉండాలని ఇలా రోడ్డుపై సబబు కాదని మీ వల్ల పలువురికి ఇబ్బంది పడుతున్నారని మీకు కావాలంటే పంచాయతీ కార్యాలయం వద్ద ధర్నా చేయండి అంటూ వారు సలహా ఇవ్వడంతో పంచాయతీ కార్యాలయం ముందు ధర్నా చేపట్టారు చేతకాని ఈవో దిగిపోవాలంటే ఎలా అనుమతులు ఇస్తారంటూ ఒక దేవునికి గుడికి వెళ్లే దారిలో ఇలా అక్రమ కట్టడానికి ఎలా అనుమతులు ఇచ్చారని డౌన్ డౌన్ కార్యదర్శి డౌన్ డౌన్ అంటూ నినాదాలు అంటూ నినాదాలు చేశారు ఉదయం 11 గంటలైనా విధులకు హాజరు కాకపోవడంతో వారు మండిపడ్డారు. ఒక స్థాయిలో పోలీసులు కార్యదర్శి ఎర్రిస్వామిని చరవాణిలో సంప్రదించగా అరగంటలో అక్కడ ఉంటానని సమాధానం ఇచ్చారు. అనంతరం ఈవో వచ్చిన వెంటనే పంచాయతీ అధికారి డౌన్ డౌన్ పంచాయతీ కార్యదర్శి తో బజరంగ్దళ్ నాయకులు మీరు ఎలా అనుమతి ఇస్తారని మీరు అనుమతి ఇచ్చింటేనే వారు అక్రమ కట్టడాలు నిర్మించారని ఇటు ఆలయానికి వెళ్లే భక్తులు ఎన్ని ఇబ్బందులు పడుతున్నారో మీకు తెలుసా అంటూ వాదోపవాదాలు చేసుకున్నారు. అనంతరం అక్రమ కట్టడాల వద్దకు పోలీసులు పంచాయతీ ఈవో సిబ్బంది కలిసి ఎటకేలకు అక్రమ కట్టడాలని నిర్మించిన వాటిని తొలగించారు కట్టడాలు నిర్మించిన వారు ఇటు పోలీసులతోనూ అటు పంచాయతి అధికారులతో కొద్దిపాటి వాదోపవాదాలు చేసుకుని ఇవి తొలగిస్తే మేము ఆత్మహత్య చేసుకుంటామంటూ మీ పేర్లు రాసి మేము చనిపోతామంటూ వారిపై చిందులతో కారు మీరు ఏం చేస్తారో మాకు ఈ అక్రమాలు మేము తొలగిస్తామంటూ వాటిని తొలగించారు దీంతో ధర్నా చేపట్టిన బజరంగ్ బజరంగ్ దళ్ బిజెపి పార్టీ వారు మరికొన్ని ఉన్నాయి. అక్రమాలు ఉన్నాయి వాటిని కూడా తొలగించాలంటూ వినతిపత్రాన్ని ఈవో ఎర్రి స్వామికి సమర్పించారు.

## మారెమ్మ జాతరలలో పయ్యావుల కేశవ్



**బెలుగుప్ప, మేజర్ న్యూస్ :** మండలంలోని వివిధ గ్రామాల్లో చేస్తున్న మారెమ్మ జాతరలో భాగంగా ఉరవకొండ ఎమ్మెల్యే పయ్యావుల కేశవ్ మండలంలో కలియ తిరిగారు. మండల పరిధిలోని విరుపాపల్లి, గంగవరం గ్రామాలలో చేస్తున్న మారెమ్మ జాతరకు మంగళవారం రోజు తెలుగుదేశం పార్టీ నాయకులతో కలిసి మారమ్మ దేవతను దర్శించుకోవడం జరిగింది. అనంతరం విరుపా పల్లి గ్రామంలో టిడిపి నాయకుడు ఇంటిలో విందు కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది. ఎమ్మెల్యే పయ్యావుల కేశవ్ వెంట మండలం లోని టిడిపి పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## మారెమ్మ దేవతలకు ప్రత్యేక పూజలు



**బెలుగుప్ప, మేజర్ న్యూస్ :** బెలుగుప్ప మండల పరిధిలోని గంగవరం, విరుపా పల్లి, బూదివర్తి గ్రామాలలో మంగళవారం బుధవారం ఊరిమారమ్మ జాతరను వైభ వంగా నిర్వహిస్తున్నట్లు ఆయా గ్రామ పెద్దలు, గ్రామ ప్రజలు తెలిపారు. మంగళ వారం మారమ్మ దేవతలకు ఉదయం నుండి ప్రత్యేక పూజలు అభిషేకాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున భక్తులు పాల్గొని మొక్కులు తీర్చుకున్నారు. మంగళవారం రాత్రి 12 గంటలు దాటినాక మారమ్మ దేవతకు దున్నపోతును బలి ఇచ్చి గ్రామ ప్రజలు మొక్కులు తీర్చుకున్నారు. ఈ సందర్భంగా గ్రామ పెద్దలు మాట్లాడుతూ మారెమ్మ జాతర చేసుకుంటే పాడిపంటలతో గ్రామంలో ప్రజలు సుభిక్షంగా ఉంటామని తెలిపారు. బుధ వారం తెల్లవారుజామున మారెమ్మ దేవతలకు ప్రత్యేక పూజలు నిర్వహించి పొట్టేళ్లను బలి ఇచ్చి మారెమ్మ జాతరను జరుపుకుంటామని తెలిపారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఎస్సై శివ బందోబస్తు నిర్వహించారు.

## వైకాపా కార్యాలయంలో గాంధీ వర్ధంతి



అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ : నగరంలోని మూడవ రోడ్డులో ఉన్న వైకాపా జిల్లా కార్యాలయంలో మహాత్మా గాంధీ వర్ధంతిని మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా గాంధీ చిత్రపటానికి మాజీ మంత్రి, ఎమ్మెల్యే, అనంతపురం పార్లమెంట్ నియోజకవర్గ సమన్వయకర్త ఎం.శంకర్ నారాయణ, జిల్లా పరిషత్ చైర్మన్ బోయ గిరిజమ్మ , వైకాపా నాయకులు కార్యకర్తలు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం మీడియాతో వారు మాట్లాడుతూ గాంధీజీ కలలుగన్న గ్రామ స్వరాజ్యాన్ని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి రాష్ట్రంలో గ్రామ సచివాలయలను ఏర్పాటుచేసి దాదాపు 450 రకాల పౌర సేవలను సచివాలయ వ్యవస్థ ద్వారా ప్రజలకు అందుబాటులోకి తేవడం ద్వారా గాంధీజీ కలలను నెరవేర్చాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఏడిసిసిబి చైర్మన్ మానుకింద లిఖిత, రాష్ట్ర కార్పొరేషన్ చైర్మన్ లు మీసాల రంగన్న ,హరీష్ యాదవ్, రాష్ట్ర మైనార్టీ విభాగం సంయుక్త కార్యదర్శి మునిరా, తదితరులు పాల్గొన్నారు.

## కన్సల్టెంట్ పే నిలుపుదల చేయాలి..

### – ఎస్కేయూ వీసికి విద్యార్థి సంఘాల వినతి



అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ : ఎస్కే విశ్వవిద్యాలయంలో అకాడమీ కన్సల్టెంట్స్‌కు నిబంధనలకు విరుద్ధంగా తాత్కాలిక పద్ధతిలో పనిచేస్తున్నారని, ఏలాంటి నోటిఫికేషన్, రోస్టర్ రిజర్వేషన్ పాటించలేదని, తక్షణమే కన్సల్టెంట్ పే ను నిలుపుదల చేయాలని ఎస్కేయూ వీసి హుస్సేన్ రెడ్డికి విద్యార్థి సంఘాల నాయకులు మంగళవా రం వినతి పత్రం అందజేశారు. వారు మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా ఉన్న అన్ని యూనివర్సిటీల్లో కూడా ఒక పద్ధతి ప్రకారంగా నోటిఫికేషన్ ఇచ్చి ఆ నోటిఫికేషన్ లో తప్పక రోస్టర్ ను ఫాలో కావడం జరిగిందని, ఎస్కేయూలో మాత్రం ఏ విభాగానికి ఆ విభాగ అధిపతి ఆధ్వర్యంలో ఇష్టానుసారంగా నియమించారన్నారు. విద్యార్థి సంఘాలు గా వర్సిటీలో బోధన సిబ్బందికి నోటిఫికేషన్ విడుదల చేసి ఆ నోటిఫికేషన్ అ రోస్టర్ ను అమలు చేసిన తరువాత నియామకాలను చేపట్టాలని తెలిపారు. గతంలో ఇదే విషయమై న్యాయస్థానాన్ని ఆశ్రయించడం జరిగిందని, పూర్తి తీర్పు కూడా ఉన్న విషయాన్ని వీసికీ వివరించారు. వీసీ స్పందిస్తూ ఈ విషయాన్ని ఉన్నత విద్య ప్రిన్సిపల్ సెక్రెటరీ దృష్టికి తీసుకెళ్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎ రాష్ట్ర అధ్యక్షుడు వేమన, రాజు నాయక్ , వంశీ కృష్ణ, కృష్ణ,, మాజీ విద్యార్థి నాయకులు కళప్ప , ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షు,కార్యదర్శి రమణయ్య, కుల్లాయస్వామి, జిల్లా ఉపాధ్యక్షులు వంశి, నాయకులు మంజు, మైనుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

## ట్రోఫీ అందజేత



ఓబులదేవరచెరువు, మేజర్ న్యూస్ : ఆడుదాం ఆంధ్ర టోర్న మెంట్ లో భాగంగా మంగళవారం పుట్టపర్తి నియోజకవర్గ స్థాయిలో జరిగిన ఆడుదాం ఆంధ్ర టోర్నమెంట్లో ఒడిసి మండలానికి చెందిన బాలుర, బాలికల విభాగాలు అత్యున్నత ప్రతిభ కనపరచాయి. వాలీబాల్, ఖో ఖో లలో మొదటి స్థానం సాధించారు. కబడ్డీలో రెండో స్థానం సాధించారు. పురుషుల విభాగంలో షటిల్ మొదటి స్థానము, వాలీబాల్ మూడ వ స్థానం సాధించా రు. మంగళవారం ముగింపు కార్యక్రమంలో భాగంగా పుట్టపర్తి ఎమ్మెల్యే శ్రీధర్ రెడ్డి పార్టీ ఆఫీస్ నందు జరిగిన కార్యక్రమంలో ప్రతిభ కనబరిచిన పిల్లలందరికీ ఎమ్మెల్యే కుమారుడు కిషన్ రెడ్డి చేతుల మీదుగా మెమెంటోలు, సర్టి ఫికెట్లు అందజేసారు. గెలిచిన క్రీడాకారులకు నగదు బహుమతికి సంబంధించి జట్టులోని క్రీడాకారులందరూ వారి సచివాలయంలో సెక్రటరీకి, క్రీడాకారుల ఆధార్ కార్డు,బ్యాంక్ పాస్‌బుక్,అందజేసినచో వారికి రావలసిన నగదు, వారి వారి అకౌంట్లో జమ చేయ డం జరుగుతుందని డి ఎస్ డిఓ తెలియ జేశారు. ఈ కార్యక్ర మానికి మండల వ్యా యామ ఉపాధ్యాయులు గోపీనాథ్,రాంబాబు పాల్గొన్నారు.

## కంది రైతుకు ఆర్థిక సాయం : ఎమ్మెల్యే కేతిరెడ్డి



తాడిపత్రి మేజర్ న్యూస్ : పెద్దపప్పూరు మండలం చీమలవాగుపల్లి గ్రామానికి చెందిన వైయస్సార్ సిపి నాయకులు రంగయ్య కంది పంటకు గుర్తుతెలియని దుండగులు నిప్పు పెట్టారు. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి మంగళవారం చీమలపల్లి గ్రామానికి చేరుకొని భారీత రైతు రంగయ్యను పరామర్శించారు. అనంతరం 25 వేల ఆర్థిక సాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## మాతా శిశు మరణాలపై సమీక్ష సమావేశం



**అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ :** జిల్లా వైద్య , ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ ఈ .బి దేవి అధ్యక్షతన గత మాసంలో జిల్లాలో జరిగిన 2 మాతృ మరణము మరియు ఆరు 6 శిశుమరణాలు కు గల కారణాలు పైన సంబంధిత ఆ ప్రాంత డాక్టర్స్ మరియు సిబ్బందితో సమీక్షా సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమీక్షా సందర్భంగా జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ ఈబి దేవి మాట్లాడుతూ మాతృమరణాలు శిశుమరణాలు నివారించాలని, ముక్యంగ. శిశు మరణం కానీ జరిగినప్పుడు. మరణానికి గల కారణాలు తెలుసుకొని. మరో సారి అలాంటికారణంతో మరణం జరగకుండా డాక్టర్స్ , సిబ్బంది తగిన చర్యలు తీసుకోవాలన్నారు .ప్రతి గర్భిణీని 12 వారలు లోపు రిజిస్ట్రార్ చేసుకొని. ,ఆమెకు అన్నిరకాల వైద్య పరీక్షలు. వైద్యసేవలు అందించాలని కోరారు ,ఏ తల్లి ప్రసవ అనంతరం అధిక రక్తస్రావంతో మరణించకూడదని , ప్రతి గర్భిణీని పరీక్షించాలని. ప్రమాదకర లక్షణాలు వున్న గర్భిణీల పట్ల తగిన జాగ్రతలు తీసుకొంటూ సుఖప్రసవం జరిగేలా చూడాలని ఆదేశించారు. అలాగే ప్రతి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో నెలకు కనీసం 10 డెలివరీలు చేయాలనీ ,తెలిపారు . ఈ సమావేశంలో మదర్ అండ్ చైల్డ్ హెల్త్ నోడల్ ఆఫీసర్ డాక్టర్ .యుగంధర్ మాట్లాడుతూ రక్త హీనత వున్నా ,గుండె సంబంధిత సమస్యలు వున్నా ,తక్కువ ఎత్తు ,కాన్పుకు కాన్పుకు ఎక్కవ సమయం వున్నా,తల్లి గర్భంలో ఉమ్మనీరు తక్కవ వున్నా ,బిడ్డ పెరుగుదల లేకపోయిన , హై రిస్క్ గర్భవతులను గుర్తించి వారికీ ప్రత్యేక వైద్యసేవలు అందించాలని కోరారు. ప్రతి 100 మంది గర్భిణీలలో 10 నుంచి 15 మంది హైరిస్క్ గర్భవతులు ఉంటారని అట్టివారిని మనం గుర్తించాలని, ప్రతి గర్భిణీ వారి సంబంధీకులతో మాట్లాడి బర్త్ ప్లాన్ చేయాలనీ ,ఊహించిన ప్రసవ తేదికి మూడు రోజుల ముందే ఆసుపత్రిలో చేర్పించాలని అలాగే ఆసుపత్రి నందే డెలివరీ జరగాలని తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా ఆసుపత్రుల కో –ఆర్డినేటర్ డా .పాల్ రవికుమార్ ప్రభుత్వ ఆసుపత్రి చిన్న పిల్లల వైద్యులు డా శంకర్ నారాయణ, స్త్రీ వైద్య నిపుణులు డా సుచిత్ర ,డా శారదా ,ఎంపి హెచ్ఈ ఓ లక్ష్మన్న , ఎంపి హెచ్ యస్ హేమలత, సిబ్బంది పాల్గొన్నారు.

## అస్తవ్యస్తంగా వారపు సంత

### – ఇబ్బందులు పడుతున్న గ్రామాల ప్రజలు



నల్లమాడ ,మేజర్ న్యూస్ : మండల కేంద్రంలో ప్రతి మంగళవారం వారపు సంత నిర్వహిస్తున్నారు.. మండలానికి ఆనుకొని ఉన్న గ్రామాల ప్రజలు వారపు సంతకు వచ్చి కూరగాయలు, నిత్య వసర వస్తువులు కొనుగోలు చేస్తున్నారు. వారపు సంత రోడ్డు పైనే నిర్వహిస్తు న్నడం తో అస్తవ్యస్తంగా తయారైంది. వారపు సంత కోసం ప్రత్యేకంగా నల్ల మాడలోనే సంత నిర్వహించుకునేందుకు ప్రభుత్వం నిధులతో ఏర్పాటు చేయడం జరిగింది. గతంలో ప్రస్తుతం సంత రోడ్డుపై నే నిర్వహిస్తు న్నడటం తో ప్రజలకు, వాహన దారులకు తీవ్ర ఇబ్బందికర పరిస్తితు లు నెలకొంటున్నాయి. రోడ్డుపైనే బస్సులు, లారీలు, ద్విచక్ర వాహనాలు, ఆటోలు వగైరా రాకపోకలు సాగిస్తున్న కారణంగా ఏ క్షణంలో..ఎక్కడ ప్రమాదం జరుగుతుం దో అంతు పట్టని పరిస్థితి నెలకొంటోంది. ముఖ్యంగా సంత నిర్వహించే నిర్వాహకులు సంతకు వచ్చే ప్రజలు, వ్యాపారులకు ఇబ్బందులు లేకుండా సంత నిర్వహణ ఏర్పాట్లు చేపట్టాలి. గేటు వసూలు తప్ప ప్రజల వ్యాపారుల ఇబ్బందులు పట్టించుకోవడంలేదని గ్రామాలు ప్రజలు తీవ్రస్థాయిలో విమర్శలు వ్యక్తం చేస్తున్నారు. రోడ్డుకు ఇరువైపులా కూరగాయలు, నిత్యావసర సరుకులు పెట్టుకొని వ్యాపారులు తమ వ్యాపారాన్ని కొనసా గిస్తున్నారు.పంచాయతీ అధికారులు స్పం దించి సంత రోడ్డుపైన ఏర్పాటు చేయకుండా ఓ ప్రదేశంలోనే ఏర్పాటు చేస్తే వాహన దారులకు, గ్రామాల ప్రజలకు, వ్యాపారు లకు అనుకూలంగా ఉంటుందని మండల ప్రజలు డిమాండ్ చేస్తు న్నారు. సంతకు వచ్చే మహిళలు అనేక సందర్భాలలో దొంగల బారిన పడి సెల్ ఫోన్లు ఇతర వస్తువులను సైతం అపరహరణకు గురి అయిన సంఘ టనలు కూడా గతంలో ఉన్నాయి. వీటిని అన్నిటిని దృష్టిలో ఉంచుకొని పరిస్థితిని చక్కదించాల్సిన అవసరం ఎంతైనా ఉంది. అదే రోడ్డుపైనే అనేకమార్లు అధికా రులు పోలీసులు తిరుగుతున్న రోడ్డుపైన ఏర్పడే అంతరాయాన్ని తొలగించకపోవడం చూసి చూడనట్లు వ్యవహరించడం ప్రతి సంత జరుగుతోంది. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి రోడ్డుపైన సంత నిర్వహించకుండా చర్యలు చేపట్టాలని మండల ప్రజలు కోరుతున్నారు.

## ఎంపీడీవోను సన్మానించిన సర్పంచులు

నల్లమాడ, మేజర్ న్యూస్ : నల్లమాడ మండల అభివృద్ధి అధికారిని కొండన్నను మంగళవారం మండలంలోని సర్పంచులు, పంచాయతీ కార్యద ర్శులు, వైఎస్ఆర్సిపి నాయకులు పూలమా లలు దృశ్యాలుల తో ఘనంగా సన్మానిం చారు. ఇవాళ గణతంత్ర దినోత్సవ వేడుకలలో ఉత్తమ ఎంపీడీవో గా జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా ప్రశంసా పత్రం అందుకోవడం జరిగింది. ఆపై ఎంపీడీవో కర్నూలు జిల్లాకు బదిలీపై వెళుతున్నడంతో ఈ సన్మాన కార్యక్రమం నిర్వహించినట్లు పలువురు సర్పంచులు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన సర్పంచులు మాట్లాడుతూ అతి కొద్ది కాలంలోనే నల్లమా డకు బదిలీపై వచ్చి ఎన్నికల వస్తున్న తరుణంలో ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు బదిలీ కావడం జరిగిందని, కొన్ని రోజుల్లోనే ప్రజలతోనూ ప్రజా ప్రతినిధులతో మమేకమై ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేయడం జరిగిందన్నారు. ఈ సన్మాన కార్యక్రమంలో డిప్యూటీ తాసిల్దార్ మల్లికార్జున, ఏపీవో సూర్యనారాయణ, పంచాయతీ కార్య దర్శులు రామ్మోహన, వైఎస్ఆర్సిపి నాయ కులు నాగరాజు నాయుడు, వెంకట రమణారెడ్డి, సర్పంచులు కుల్లాయప్ప, ప్రసాద్ తదితర అధికారులు ఉన్నారు.



## మహాత్మా గాంధీ వర్ధంతి సభ



చిలమత్తూరు, మేజర్ న్యూస్ : చిలమత్తూరు గ్రంధాలయం నందు గ్రంధాలయాధికారి మల్లికార్జున ఆధ్వర్యంలో మహాత్మా గాంధీ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో భాగంగా గ్రంధాల అధికారి మల్లికార్జున మాట్లాడుతూ ఈరోజు గాంధీ చనిపోయిన రోజుగా కాదు కాదు చంపబడ్డ రోజు అనేక పాయలు ప్రవాహాలు ఉద్యమాలు పోరాటాలు విడివిడిగాను ఉమ్మడిగాను ఉదృతంగా సాగి సాగి మన స్వతంత్ర ఉద్యమం విశ్వరూపం దాల్చటానికి దోహదపడ్డాయి. మొత్తంగా ఈ ఉద్యమానికి సారథిగా గాంధీ పేరుగాంచారు. హిందూ ముస్లిం ఐక్యత కోసం అణగారిన తరగతులు అభ్యున్నత కోసం గాంధీజీ ఎన్నో మాటలు చెప్పి, ఆచరణలో చూపాడన్నారు. స్వతంత్ర ఉద్యమంలో అనేక సందర్భాల్లో గాంధీ వ్యవహార తీరుపై అనేకమందికి భిన్నాభిప్రాయాలు ఉన్నాయి, అలా ఉండటం తప్పు కాదు గాంధీ మత్స సామ్రాజ్యం గురించి చెప్పిన మాటలు ఆచరణ కొందరికి నచ్చలేదని తెలిపారు. అలాగే మహాత్మా గాంధీని 1948 జనవరి 30వ తేదీన గాంధీని అతి దగ్గరగా కాల్చి చంపాడు అని కొనియాడారు. ఇందులో గ్రంథాలయ పాటకులు, పూర ప్రజలు, విద్యార్థులు పాల్గొన్నారు.

# తెదేపాలోకి కొనసాగుతున్న వలసల పరంపర

**-పట్టుచీరల వర్క్స్ అసోసియేషన్‌లోగల 30 కుటుంబాలు తెదేపాలోకి చేరిక**
**-పార్టీలోకి స్వాగతించిన పరిటాల శ్రీరామ్**



**ధర్మవరం మేజర్ న్యూస్** గత 20 సంవత్సరములుగా ధర్మవరం పట్టణంలో పట్టుచీరల వర్క్స్ చేతి వృత్తిని నమ్ముకుని జీవిస్తున్న చేనేత రంగానికి సంబంధించిన చేతి వృత్తిదారుల కుటుంబాలను అన్ని విధాలుగా ఆదుకుంటామని పరిటాల శ్రీరామ్ అన్నారు.

తెదేపా అభ్యర్థి పరిటాల శ్రీరామ్ ఆధ్వర్యంలో పట్టణంలో గల పట్టుచీరల వర్క్ అసోసియేషన్ సభ్యులు దాదాపు 30 కుటుంబాలు మంగళవారం మంగళవారం టిడిపికండువా కప్పుకున్నారు. ఈ సందర్భంగా శ్రీరామ్ దృష్టికి పలు సమస్యలు తీసుకొచ్చారు.పట్టు చీరల వర్క్స్‌లో చాలీచాలని గిట్టుబాటు ధర లభిస్తుందని ఇతర రాష్ట్రాల నుంచి గత 20 సంవత్సరాలుగా ధర్మవరం పట్టణంలోనే వచ్చి స్థిరపడ్డామని కావున చేనేత కార్డులు ఇచ్చి మమ్మల్ని కూడా చేనేత పథకాలకు అర్హులుగా గుర్తించాలని ఈ సందర్భంగా పరిటాల శ్రీరామ్ దృష్టికి తీసుకొచ్చారు. అదేవిధంగా నేతన్న నేస్తం పథకం కొంతమందికే దక్కుతోందని మేము కూడా పట్టుచీరల ఉత్పత్తిలో తమ వంతు సహాయ సహకారాలతో నేసిన పట్టుచీరను చేతివృత్తి నైపుణ్యతతో మరింత అందంగా డిజైన్లు వేసి ధర్మవరం పట్టుచీరలకు మన దేశంతో పాటు విదేశాలలో కూడా ధర్మవరం పట్టుచీరకు ప్రత్యేక గుర్తింపు తెస్తున్నామని కావున మమ్మల్ని కూడా చేనేత వృత్తిదారులుగా గుర్తించాలని పరిటాల శ్రీరామ్ దృష్టికి తీసుకొచ్చారు. పట్టు చీరల వర్క్స్ అసోసియేషన్ సభ్యులను ఉద్దేశించి పరిటాల శ్రీరామ్ మాట్లాడుతూ ధర్మవరంలో ఉన్న ప్రతి పట్టుచీర వర్క్స్ సభ్యునికి ప్రత్యేక చేనేత హ్యాండ్లూమ్ గుర్తింపు కార్డును ఇచ్చి ప్రభుత్వం నుంచి వచ్చే ప్రతి చేనేత పథకానికి అర్హులుగా గుర్తిస్తామని అన్నారు. అదేవిధంగా ప్రతి కుటుంబానికి రేషన్ కార్డుతో పాటు ఇంటి స్థలం ఇచ్చి ఇల్లు కూడా ప్రభుత్వమే కట్టించి ఇచ్చే విధంగా చర్యలు తీసుకుంటామని పరిటాల శ్రీరామ్ పట్టుచీరల వర్క్స్ వృత్తిదారులకు హామీ ఇచ్చారు. అదేవిధంగా కుటుంబంలో ఎవరైనా మరణిస్తే పరిటాల రవీంద్ర మెమోరియల్ ట్రస్ట్ ద్వారా మరణించిన వ్యక్తికి ప్రత్యేక వాహనం కేటాయించి వారి స్వస్థలాలకి తన సొంత ఖర్చుతో పంపిస్తానని ఈ సందర్భంగా పట్టు చీరల వర్క్స్ సభ్యులకు హామీ ఇచ్చారు. ప్రతి కుటుంబము తెలుగుదేశం పార్టీకి అండగా ఉండాలని, రాష్ట్రంలో తెలుగుదేశంపార్టీ అధికారంలోకి రాబోతుందని అందరికీ తగిన న్యాయం చేసి గుర్తింపుఇస్తామని ఈ సందర్భంగా పరిటాల శ్రీరామ్ వారితో అన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు పరిశీ సుధాకర్, పురుషోత్తం గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# రామగిరిలో ఇంటిగ్రేటెడ్ శిక్షణ తరగతులు



**రామగిరి మేజర్ న్యూస్:** రాష్ట్ర పార్టీ మరియు మాజీ మంత్రి పరిటాల సునీతమ్మ ఆదేశాల మేరకు రాప్తాడు నియోజకవర్గం రామగిరి మండల కేంద్రంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో మంగళవారం క్లస్టర్ 10 సంబంధించి ఇంటిగ్రేటెడ్ శిక్షణ తరగతులు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పార్లమెంట్ ఓటర్ వెరిఫికేషన్ కోఆర్డినేటర్ సామకూటి ఆదినారాయణ భరత్ కుమార్ ఇంటిగ్రేటెడ్ శిక్షణ గురించి వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల క్లస్టర్ ఇంచార్జ్ శివకుమార్ ,మండల కన్వీనర్ సుధాకర్ ప్రధాన కార్యదర్శి మారుతి ప్రసాద్ తెలుగు యువత అధ్యక్షుడు ఎల్ శ్రీధర్ నాయుడు మాజీ ఎంపీపీ పరందామయాదవ్ మండల ఉపాధ్యక్షులు ఎస్. ఆంజనేయులు రైతు సంఘం అధ్యక్షులు హక్కులప్ప మండలంలోని తొమ్మిది పంచాయతీల యూనిట్ ఇన్చార్జిలు సురేష్ వెంకటేష్ రమేష్ రాధాకృష్ణ గుర్రం శ్రీను డిపోతన్న పరంధామ ఈశ్వరయ్య హక్కులప్ప నారాయణ మరియు మండల బూత్ కన్వీనర్లు అందరూ ఈ శిక్షణలో పాల్గొనడం జరిగింది.

## రాష్ట్రస్థాయి త్రోబాల్ పోటీలకు ఎంపికైన విద్యార్థులు



**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్** : నియోజకవర్గంలోని బత్తలపల్లి జడ్పీహెచ్ఎస్ స్కూల్లో ఈ నెల 27, 28 వ తేదీలలో జరిగిన రాష్ట్రస్థాయి త్రోబాల్ పోటీలకు ధర్మవరం యశోద కాన్సెప్ట్ స్కూల్ విద్యార్థులు ఎంపిక కావడం జరిగిందని పాఠశాల డైరెక్టర్ పృథ్వీరాజ్, ప్రిన్సిపాల్ అనూప్ తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రస్థాయి త్రోబాల్ పోటీలలో సీనియర్ బాలికల విభాగంలో జరిగిన త్రోబాల్ పోటీలలో అనంతపురం జట్టు తరఫున ఆడి, ప్రథమ స్థానంలో నిలిచిన విద్యార్థులు 9వ తరగతి హేమశ్రీ, 9వ తరగతి వర్షిత, ఎనిమిదవ తరగతి మిథిలా, 8వ తరగతి దాత్రిలు రాష్ట్రస్థాయి త్రో బాలుకు ఎంపిక కావడం జరిగిందని తెలిపారు. అదేవిధంగా సీనియర్ బాలుర విభాగంలో జరిగిన త్రోబాల్ పోటీలలో అనంతపురం జట్టు తరఫున ఆడి తృతీయ స్థానంలో నిలిచిన విద్యార్థులు 9వ తరగతి తన్మయశ్రీ, 8వ తరగతి- కార్తీక్ లు కూడా ఉన్నారని తెలిపారు. అనంతరం ఈ విద్యార్థులను పాఠశాల డైరెక్టర్ పృధ్వీరాజ్, ప్రిన్సిపాల్ అనుప్ ,వ్యాయామ ఉపాధ్యాయులు, పాఠశాల ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, అభినందించి శుభాకాంక్షలు తెలియజేశారు.

## టిడిపి నాయకులను పరామర్శించిన సవితమ్మ



**సోమందేపల్లి, మేజర్ న్యూస్** : సోమందేపల్లి మండల కేంద్రంలోని పరిశ్రమ నందు పని చేస్తున్న మహిళలతో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి సవితమ్మ కలసి వచ్చే ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీకి మీ మద్దతుతెలపాలని కోరారు.

**తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలను పరామర్శించిన సవితమ్మ :** సోమందేపల్లి మండలానికి చెందిన తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు తూముకుంట వెంకటరాముడు భార్య జయమ్మ అనారోగ్యంతో బాధపడుతూ ఉండగా ఈ విషయం తెలుసుకున్న సవితమ్మ వారి ఇంటికి వెళ్లి పరామర్శించారు. సోమందేపల్లి పట్టణానికి చెందిన కెఎం శ్రీనివాసులు భార్య గీతమ్మ రోడ్ యాక్సిడెంట్ అయి ఆసుపత్రిలో చికిత్స పొంది ఇంటిలో విశ్రాంతి తీసుకుండగా ఇంటికి వెళ్లి పరామర్శించారు. సోమందే పల్లి పట్టణానికి చెందిన బండారు శ్రీనివాసులు అనారోగ్యంతో బాధపడుతూ చనిపోగా భార్య శిరీషను మనోధైర్యం ఉండాలని చెప్పారు. సోమందేపల్లి పట్టణానికి చెందిన ఎల్ఐసి మహమ్మద్,ఎంపీటీసీ అభ్యర్థి జక్కా చంద్ర శేఖర్ వారింటికి వెళ్లి యోగక్షేమాలను తెలుసుకొని పరామర్శించారు. తదితర టిడిపి పార్టీ నాయకులు, కార్యకర్తల వారి ఇంటికి వెళ్లి సవితమ్మ పరామర్శించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ వెంకటరమణ మాజీ సింగిల్ విండో అధ్యక్షుడు డివి ఆంజనేయులు, ఎస్సీ సెల్ రాష్ట్ర కార్యదర్శి వెంకటేష్, తూముకుంట వెంకట రాముడు, జివిన్ రమణ, పివిన్ రామంజి, మాజీ ఎంపీటీసీ క్రిష్టప్ప,రామస్వామి నాయక్ నిమ్మకాయల రామంజి, కురుబహరి, పెద్ద కోడి పల్లి మురళి, డిష్ గోపి, ఉప్పర బాబయ్య, వడ్డీ నాగరాజు, నాగరాజ్ యాదవ్, బోయ రంగనాథం, నైజాం భాష, అన్సర్ భాష, శ్రీనివాసులు, అమరప్ప రాము, జక్కా చంద్రశేఖర్ కొలుమ్ గోపి తూముకుంట బాలు ఉప్పర శంకర శ్రీనివాసులు తూముకుంట రామంజి సూపర్ శంకర డైరీ అంజి జనసేన వీర మహిళ శిరీష శ్రీనివాసులు ఉప్పర్ సంజీవప్ప వరలక్ష్మి ధనమ్మ మీనాక్షి స్రవంతి కమలమ్మ మద్దిలేటి, మోహన్, గోపి, హేమంత్, అనిల్, ఉప్పర శల రాజు పవన్, నారాయణస్వామి, మురళి, భాస్కర్, ప్రసాద్, గణేష్, వడ్డీ లక్ష్మీనారాయణ, రమణ లక్ష్మీనారాయణ బాబు, ఈశ్వర్ రెడ్డి, నరేష్, శ్రీనాథ్ నటరాజ్ నాగరాజు నాయక్, పద్మాచారి, భాష, రామాంజి యాదవ్, శివ యాదవ్, తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# సుప్రీంకోర్టు తీర్పు ప్రభుత్వానికి చెంపపెట్టు

**- శ్రీ సత్యసాయి జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు బికె పార్థసారథి**



**పెనుకొండ, మేజర్ న్యూస్ :** సుప్రీంకోర్టు తీర్పు జగన్ రెడ్డి ప్రభుత్వానికి చెంపపెట్టు అని శ్రీ సత్యసాయి జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు, పెనుకొండ నియోజకవర్గ అభ్యర్థి బికె. పార్థసారథి పేర్కొన్నారు. అధికార గర్వంతో జగన్ రెడ్డి అండ్ కో పెట్టిన కేసులు తప్పుడివి అని సుప్రీంకోర్టు తీర్పుతో వెల్లడైంది. ప్రతిపక్ష నాయకుల మీద తప్పుడు కేసులు పెడుతూ ప్రజా ధనాన్ని దుర్వినియోగం చేస్తోంది ఈ జగన్ రెడ్డి ప్రభుత్వం అని, జగన్ రెడ్డి ఎన్ని కుట్రలు చేసినా సరే రాష్ట్ర ప్రజలు చంద్రబాబు నాయుడు వెంటే ఉన్నారన్నారు. దేశంలో మహిళలపై నేరాల్లో ఆంధ్రప్రదేశ్ 6వ స్థానంలో ఉంది, ఏపీలో ప్రతిరోజూ కనీసం 70 కేసులు నమోదవుతున్నాయన్నారు. చంద్రబాబు నాయుడును ఇబ్బంది పెట్టాలని చూస్తున్న ఈ జగన్ రెడ్డి ప్రభుత్వానికి సుప్రీంకోర్టు తీర్పు ఓ చెంపపెట్టు అన్నారు. సుప్రీంకోర్టు చేసిన వ్యాఖ్యలకు ఇప్పటికైన జగన్ రెడ్డి, వైసీపీ నాయకులు సిగ్గుపడాలన్నారు.

## నూతన గృహప్రవేశానికి పలువురు హాజరు



**బత్తలపల్లి మేజర్ న్యూస్:** తెలుగుదేశం పార్టీ జిల్లా రైతు సంఘం నాయకులు గంటాపురం జగ్గు నూతన గృహప్రవేశం అంగరంగ వైభవంగా జరిగింది. మంగళవారం గంటాపురం జగ్గు నూతన గృహప్రవేశానికి ధర్మవరం బీసీ సెల్ అధికార ప్రతినిధి ముష్టురు సాంబ హాజరై శుభాకాంక్షలు తెలియజేశారు. నూతన గృహప్రవేశానికి ఉమ్మడి జిల్లాల నుండి భారీగా ప్రజలు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో టిఎన్ఎస్ఎఫ్ మండల అధ్యక్షుడు మారుతి గౌడ్, ఎస్టీ సెల్ కళ్యాణ్, వాల్మీకి బిఎస్ రాజు, బండారు కళ్యాణ్ తదితరులు పాల్గొన్నారు.

## నూతన కమిషనర్‌కు శుభాకాంక్షలు

**-మున్సిపల్ చైర్మన్ కాచెర్ల లక్ష్మి, అసిస్టెంట్ కమిషనర్ మధుసూదన్ రెడ్డి**



**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** రానున్న ఎన్నికల దృష్ట్యా రాష్ట్ర ఎన్నికల కార్యాలయం వారు రాష్ట్రవ్యాప్తంగా మున్సిపల్ కమిషనర్లను బదిలీ చేశారు. ఇందులో భాగంగా ప్రస్తుతం ధర్మవరం మున్సిపల్ కమిషనర్ గా ఉన్న బండి శేషన్నను తెనాలి మున్సిపల్ కమిషనర్ గా బదిలీ వేశా రు. వీరి స్థానంలో తూర్పుగోదావరి జిల్లా మండపేట మున్సిపల్ కమిషనర్ గా విధులు నిర్వహిస్తున్న వీరిని ధర్మవరం మున్సిపల్ కమిషనర్ గా బదిలీ చేశారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ కాచర్ల లక్ష్మి, అసిస్టెంట్ కమిషనర్ మధుసూదన్ రెడ్డి, మున్సిపల్ కార్యాలయ అధికారులు, సిబ్బంది కమిషనర్ ఛాంబర్ లో మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం ధర్మారం మున్సిపాలిటీ యొక్క సమస్యలు, ప్రగతి వివరాలను తెలియజేశారు. తదుపరి రామ్ కుమార్ మాట్లాడుతూ ధర్మవరం మున్సిపాలిటీని అభివృద్ధి బాటలో నడిపేందుకు చైర్మన్, వైస్ చైర్మన్లు, వార్డు కౌన్సిలర్లు, కార్యాలయ అధికారులు, సిబ్బంది యొక్క సహాయ సహకారాలు తీసుకొని, ముందుకు వెళతానని తెలిపారు. పట్టణ ప్రజా సమస్యలు పరిష్కరించుటలో నా వంతుగా తాను కృషి చేస్తానని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో మేనేజర్ ఆనంద్ కుమార్, మున్సిపాలిటీలోని వివిధ విభాగాల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## తాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం

**-గుంతపల్లిలో హర్ ఘర్ జల్ జీవన్ మిషన్ పథకం ప్రారంభం**



**గోరంట్ల, మేజర్ న్యూస్ :** రాష్ట్రంలో ప్రతి ఇంటికి మంచి నీరు అందించే కార్యక్రమంలో భాగంగా నేడు పెనుకొండ నియోజకవర్గం గోరంట్ల మండల పరిధిలోని గుంతపల్లి గ్రామంలో హర్ ఘర్ జల్ జీవన్ పథకం క్రింద జిల్లా పరిషత్ మరియు పంచాయితీ నిధులు పది లక్షల వ్యయంతో రాష్ట్ర స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి వర్యులు శ్రీమతి కే.వి.ఉషాశ్రీచరణ్ గారి భర్త శ్రీచరణ్ రెడ్డి మంగళవారం ప్రారంభించారు. గ్రామంలో పైప్ లైన్ వేయించి ఇంటింటికీ ఒక కుళాయి వేయించిన సందర్భంగా హర్ ఘర్ జల్ జీవన్ కార్యక్రమం ప్రారంభోత్సవంలో స్థానిక ప్రజాప్రతినిధులుతో కలిసి చరణ్ రెడ్డి పాల్గొన్నారు. గ్రామస్థుల దాహార్తిని తీర్చిన సందర్భంగా గ్రామస్థులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

## ఘనంగా జాతిపిత వర్ధంతి..

కదిరి, మేజర్‌న్యూస్ :పట్టణంలోని శాంతినికేతన్ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో మంగళవారం మహాత్మగాంధీ వర్ధంతిని పురస్కరించుకొని పాఠశాల అధినేత మోమిన్ సలీంబాషా బాపూజీ చిత్రపటం ఏర్పాటు చేసి పూల మాలలు వేసి ఘనంగా నివాలర్పించారు. మహాత్ముడు అహింసత స్వాతంత్ర్య ఉద్యమాన్ని నడిపి దేశానికి స్వాతంత్ర్యం సాధించి పెట్టారని కొనియాడారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



## సాయి నగర్ సచివాలయంలో ఘనంగా మహాత్మ గాంధి వర్ధంతి

మడకశిర మేజర్ న్యూస్ : శాంతి, అహింసా మార్గాలను అస్త్రాలుగా చేసుకోని బ్రిటీష్ బానిస సంకెళ్ళ నుండి బంద విముక్తుల్ని చేసి దేశ ప్రజలకు స్వేచా స్వాతంత్ర్యాన్ని అందించిన మహనీయుడు మహాత్మగాంది అని పలువురు వక్తలు కొనియాడారు. మహాత్మా గాంధీ వర్ధంతిని పురస్కరించుకుని మంగళవారం పట్టణంలోని సాయినగర్ సచివాలయంలో ఘనంగా జరుపుకున్నారు. తొలుత మహాత్ముడి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులుఅర్పించారు. అనంతరం వక్తలు మాట్లాడుతు దేశాన్ని బ్రిటీషు వారి బానిస సంకెళ్ళ నుండి విముక్తి కల్పించిన ఎందరో స్వాతంత్ర్యసమరయోధులలో తొలుత అందరికి గుర్తుకు వచ్చేది మహాత్మా గాంది అని అభివర్ణించారు. శాంతి, అహింసా మార్గాలను ఎంచుకుని వారి జీవితాన్ని దేశానికి అంకితం చేసిన చిరస్మరణీయుడు మహాత్మా గాంధీ అని పేర్కొన్నారు . అలాంటి మహనీయుడిని స్మరించుకోవడం భారతీ యులుగా ప్రతి ఒక్కరి నైతిక భాధ్యత అని తెలిపారు. అలాంటి మహనీయుల ఆశయాలకు అనుగుణంగా ముఖ్యమంత్రి వై.యస్ జగన్ మోహన్ రెడ్డి గాంధీజీ కళలు కన్న గ్రామ స్వరాజ్యాన్ని సుసాధ్యం చేసి ప్రజలకు సుపరిపాలన అందిస్తున్నారని కొనియాడారు. వర్ధంతి వేడుకల్లో పెనుకొండ డివిజన్ అసిస్టెంట్ బిసి వెల్ఫేర్ అధికారి రాజా కొల్లాయప్ప, 17వ వార్డు కౌన్సిలర్ సుభద్ర నాగేంద్ర, నేతలు విక్రమ్,ఆన్సర్ , సచివాలయం సిబ్బంది , సచివాలయం కన్వీనర్లు, గృహసారధులు పాల్గొన్నారు.



## 11 కుటుంబాలు తెలుగుదేశంపార్టీలో చేరిక

పుట్టపర్తి మేజర్ న్యూస్: ఓబుల దేవర చెరువు మండలంలోని నల్లగుట్లపల్లి గ్రామానికి చెందిన 11 కుటుంబాలు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీని వీడి తెలుగుదేశం పార్టీలో చేరాయి. పుట్టపర్తి లోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి ఆధ్వర్యంలో మంగళవారం నల్లగుట్లపల్లికి చెందిన మంజునాథ్, మునీంద్ర, శ్రీనివాసులు, పెద్ద వెంకటరమణ, ఆంజనేయులు, వెంకటేషులు, చిన్న వెంకటరమణ, సురేంద్రబాబు, రామప్ప, రామన్న, కిష్టప్ప, వెంకటరమణ కుటుంబాలు తెలుగుదేశం పార్టీలోకి చేరాయి. వారికి మాజీ మంత్రి పల్లె కండువాలు వేసి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. పుట్టపర్తిలో తెలుగుదేశం పార్టీ గెలుపుకు కృషి చేయాలని గొప్ప మెజారిటీ సాధించే విధంగా ప్రతి ఒక్కరు కష్టపడాలని వారికి పల్లె సూచించారు.కొత్తగా పార్టీలో చేరిన వారికి సముచిత స్థానం ఉంటుందని ప్రతి ఒక్కరూ పాత, కొత్త తేడా లేకుండా కలసి కట్టుగా పార్టీ గెలుపుకు సైనికుల్లా పని చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఓడిసి మండల కన్వీనర్ జయచంద్ర, ఎంపీటీసీ శ్రీనివాసులు, సర్పంచ్ శంకర్ రెడ్డి, క్లస్టర్ ఇంచార్జ్ నారపరెడ్డి, రఘునాథ్ రెడ్డి, ఆంజనేయులు, వార్డు మెంబర్ ఆంజనేయులు తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



## బీసీ బాలుర వసతి గృహం తనిఖీ..

అగళి, మేజర్ న్యూస్ : స్థానిక బీసీ బాలురవసతి గృహాన్ని మంగళ వారం అసిస్టెంట్ బిసి వెల్ఫేర్ ఆఫీసర్ సి. రాజకుల్లాయప్ప ఆకస్మిక తనిఖీ చేశారు. విద్యార్థుల హాజరు రికార్డులను పరిశీలించి విద్యార్థులను లెక్కించారు. అలాగే విద్యార్థుల వసతులను చిక్కి కోడిగుడ్లు భోజనాలను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. విద్యార్థులతో మాట్లాడి వసతి గృహ విషయాలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం విద్యార్థులకు నాణ్యమైన విద్యాతోపాటు భోజనాలు అందిస్తుందన్నారు. విద్యార్థులు చక్కగా చదువుకొని ఉన్నత స్థాయికి ఎదగాలన్నారు. సమస్యలపై వార్డెన్ సికిందర్ భాష ను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో వార్డెన్ సికిందర్ భాష, వసతి గృహ సిబ్బంది రఘు, విద్యార్థులు ఉన్నారు.



# అవినీతిలో టౌన్‌ప్లానింగ్ అధికారులు

### – వక్ఫ్‌బోర్డు చైర్మన్ నూరుల్లా ఆరోపణలు

**కదిరిటౌన్, మేజర్‌న్యూస్ :** కదిరి మున్సిపాల్టీలోని టౌన్‌ప్లానింగ్‌లో అవినీతి పరాకష్టకు చేరిందని, మున్సిపాల్టీలో కోట్లలో దోపిడి జరుగుతోందని శ్రీసత్యసాయి జిల్లా వక్ఫ్‌బోర్డు చైర్మన్ మొగల్ నూరుల్లా ఆరోపించారు. మంగళవారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ మున్సిపల్ కమిషనర్, టౌన్‌ప్లానింగ్ అధికారులు దళారులతో కలిసి పేదప్రజలను దోచుకొంటున్నారని ఆరోపించారు. మామూళ్ల టౌన్‌ప్లానింగ్ అధికారులు ఉన్నారని, టౌన్ పాల్లింగ్ అధికారులు దళారులతో కుమ్మక్కై దోచుకొంటున్నారని ఆరోపణలు చేశారు. కదిరి పట్టణంలోని 500 ఇళ్ల వరకు ఇళ్ల నిర్మాణాలు జరుగు తున్నాయని, అయితే కేవలం 50 ఇళ్లకే టౌన్‌ప్లానింగ్ అప్రూవల్ (అనుమతులు) ఇవ్వడం జరిగిందని, మిగిలిన 450 అక్రమ నిర్మాణాలు జరుగుతుంటే వారి వద్దకు టౌన్‌ప్లానింగ్ అధికారులు మామూళ్లు తీసుకొని చూసి, చూడనట్లు వదిలేస్తున్నారని ఆరోపిం చారు. ఈ నెల 9న తనకు



మున్సిపల్ కమిషనర్ రాత పూర్వకంగా ఇచ్చారని, 450 ఇళ్ల అక్రమంగా నిర్మాణాలు జరుగుతుంటే ఎందుకు స్పందించలేదని కమిషనర్‌ను ప్రశ్నించినట్లు తెలిపారు. ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి తీసుకొచ్చిన వార్డుసచివాలయ, వాలంటీర్ వ్యవస్థ ద్వారా ఏ వార్డులో కట్టడాలు జరుగుతున్నాయో సచివాలయ టౌన్ ప్లానింగ్ సిబ్బంది ద్వారా గంటలో తెలుసుకోవచ్చని కానీ మున్సిపల్ కమిషనర్ ఆ దిశగా వ్యవహరించలేదని ఆరోపించారు. టౌన్ ప్లానింగ్‌లో లక్షలలో కాదు కోట్లలో దోపిడి జరుగుతోందని, దీనిపై విజయవాడ విజిలెన్స్ ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులకు ఫిర్యాదు చేయడం జరిగిందని, 40రోజులలో విచారించి తగు చర్యలు తీసుకొంటామని లిఖిత పూర్వకంగా వారు సమాధానం ఇచ్చినట్లు పేర్కొన్నారు.

# కుష్టు వ్యాధిపై అవగాహన..

అగళి మేజర్ న్యూస్: కుష్టు వ్యాధి ని మండలంలో నిర్మూలించేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని డాక్టర్ శివానంద సూపర్వైజర్ నర్సారెడ్డిలు సూచించారు. మంగళవారం అగళి హై స్కూల్ లోని ఆర్డిటి ఆడిటోరియం నందు వారు వైద్య సిబ్బంది తో కలసి ప్రజలకు కుష్టు వ్యాధిపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా డాక్టర్ శివానంద సూపర్వైజర్ నర్సారెడ్డి లు మాట్లాడుతూ శరీరంలోని ఏ భాగంలోనైనా ఒకటి లేదా ఎక్కువ చిన్నవి లేదా పెద్ద మచ్చలు పాలిపోయిన రాగి లేదా ఎరుపు రంగులో మచ్చలు ఉంటాయి. ఆ మచ్చలపై స్పర్శ జ్ఞానం లేనప్పుడు, నొప్పి తెలియనప్పుడు మచ్చలపై చమట పట్టదు. వెంట్రుకలు కూడా రాలిపోతాయని చర్మంపై బుడిపలు ఏర్పడతాయని ముఖం చేతులు కాళ్లపై బుడిపె లు ఏర్పడతాయి. కాళ్లు చేతులు పాదాల్లో నిస్సత్తువ ఏర్పడి అంగవైకల్యానికి దారితీస్తాయి. పాదాలలో గాయాలు ఏర్పడతాయి. కనురెప్ప పూర్తిగా మూయలేరు. చాలామందికి కుష్టు వ్యాధిపై అవగాహన లేకపోవడం వల్ల వ్యాధి తీవ్రత పెరిగి అంగవైకల్యం వచ్చే వరకు గుర్తించలేక పోతున్నారని అన్నారు. కుష్టు వ్యాధి పిల్లలకు సంక్రమించకుండా



కుష్టువ్యాధి కలిగిన వారికి వైకల్యం అభివృద్ధి చెందకుండా ప్రారంభంలోనే రోగ నిర్ధారణ చేసి సరైన చికిత్స అందించి కుష్టు వ్యాధిని నివారించవచ్చని వారు తెలిపారు. కావున కుష్టు వ్యాధి లక్షణాలు ఉన్నవారు తక్షణమే ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చి వైద్యులను సంప్రదించాలన్నారు. వారికి మందులను పూర్తిగా ఉచితంగా వ్యాధిగ్రస్తులకు అందిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ శివానంద సూపర్వైజర్ నర్సారెడ్డి పిహెచ్ఎన్ లక్ష్మీదేవి, ఆశా వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

# ప్రాణాలు అర్పించైనా తెలుగుదేశం పార్టీని గెలిపిద్దాం

### – జయహో బిసి సదస్సులో నియోజకవర్గ ఇంచార్జ్ గుండుమల తిప్పేస్వామి

**అగళి మేజర్ న్యూస్ :** రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పరచే సత్తా ఒక్క చంద్రబాబుకే సాధ్యమని బిసిలంతా ఐక్యతతో అయన వెంట వుండి తెలుగుదేశం పార్టీ ని 175 నియోజకవర్గాల్లో గెలిపించుకోవడానికి కృషి చేయాలని నియోజకవర్గ ఇంచార్జ్ గుండుమల తిప్పేస్వామి పిలుపునిచ్చారు. ఉన్నత పాఠశాల ఆవరణం నుంచి అగళి పురవిధుల గుండా వందలాదిమంది తెలుగుదేశం నాయకులు కార్యకర్తలు అభిమానులతో జెండాలు పట్టుకొని ర్యాలీ నిర్వహించారు. తొలుతగా అగళి బస్టాండ్ కూడలిలోని ఎన్‌టిఆర్ విగ్రహానికి గుండుమల తిప్పేస్వామి ఆధ్వర్యంలో తెదేపా నాయకులతో కలిసి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం కన్యాకా పరమేశ్వరి కల్యాణమండపం లో మంగళవారం జరిగిన జయాహో బీసీ కార్యక్రమంలో నియోజకవర్గ ఇన్చార్జి గుండుమల తిప్పేస్వామి మాట్లడుతూ రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో భ్రష్టు పట్టించిన ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డిని ఇంటికి పంపించాలన్నారు. అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలంటే చంద్రబాబు ను ముఖ్యమంత్రి చేసుకోవాలన్నారు. వైఎస్ఆర్ పార్టీకి జంగమరనపల్లి ముద్దగిరియప్ప కరిదాసనపల్లి జవరప్ప, ఇరిగేపల్లి నాగరాజు తరుపున పలు కుటుంబాలు రాజీనామా అనంతరం శ్రీ గుండు మల తిప్పే స్వామి సమక్షంలో టిడిపిలో చేరారు వారికి గుండుమల తిప్పేస్వామి పార్టీ కండువా వేసి పార్టీ లోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ శ్రీనివాస్ మూర్తి గారు, జిల్లా బిసి సెల్ అధ్యక్షులు రంగయ్య, జడ్పీటీసీ ఉమేష్, నియోజకవర్గ డాక్టర్ సెల్ అధ్యక్షులు కొంకల్లు కృష్ణమూర్తి, మండల పార్టీ అధ్యక్షులు కుమార్ స్వామి,దాసిరెడ్డి, మడకశిర పట్టణ అధ్యక్షులు మనోహర్,జిల్లా లింగాయత్ అధ్యక్షులు దుర్గేష్, క్లస్టర్ ఇంచార్జి శివకుమార్,నియోజకవర్గ బిసి సెల్ అధ్యక్షులు తిప్పేస్వామి, సత్యసాయి జిల్లా అధ్యక్షులు ఎస్ సి సెల్ అధ్యక్షులు మంజునాథ్, రాష్ట్ర వక్కలిగా కన్వీనర్ శ్రీనివాస్, జిల్లా కురుబ అధ్యక్షులు గోవిందప్ప, విశ్రాంత ఉద్యోగి మల్లికార్జున సర్పంచ్ లు నరసింహమూర్తి, లింగరాజు, నియోజకవర్గ ఎస్ సి సెల్ అధ్యక్షులు జయకుమార్ జనసేన నియోజకవర్గ ఇంచార్జ్ రమేష్ మండల ప్రధాన



కార్యదర్శులు జయప్ప, ఈరన్న మండల బిసి సెల్ అధ్యక్షులు రాజగోపాల్ ఆర్ టి ఎస్ ట్రైనర్ రామక్రిష్ణ మాజీ ఎంపీపిలు నరసింహప్ప, క్రిష్ణప్ప, బసవరాజు, సర్వేయర్ హనుమంతరాయ నాయకులు ఆర్ ఆర్ రీజెన్సీ ఫైనాన్స్ నారాయణప్ప, షౌకత్ ఆలీ, కసాపురం శివన్న, దినేష్, రంగనాథ్, తదితరులు.

## కోడూరులో మండల పరిషత్ నిధులతో బోరు ఏర్పాటు

చిలమత్తూరు, మేజర్ న్యూస్ : కోడూరు గ్రామ పంచాయతీలో మినరల్ వాటర్ మదర్ ప్లాంట్ కు నీటి కొరత రావడంతో వైఎస్సార్సీపీ హిందూపురం నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి టిఎన్ దీపిక ఆదేశాల మేరకు ఎంపీపీ పురుషోత్తం రెడ్డి సౌజన్యంతో మండల పరిషత్ నిధులతో బోరు వేయగా 3 ఇంచీల నీళ్లు పుష్కలంగా పడినాయి. ఈ నీటితో చిలమత్తూరు మండలం కోడూరు గ్రామ పంచాయితీకీ, మండలంలోని చాలా గ్రామాలకు మినరల్ వాటర్ అందించడం జరుగుతుంది. ఈ కార్యక్రమం లో కోడూరు గ్రామ సర్పంచ్ మురళీ మోహన్, సింగిల్ విండో ప్రెసిడెంట్ హనుమంత రెడ్డి, ఎంపీటీసీలు మంజునాథ్ రెడ్డి, ఆదినారాయణ, అయూబ్ ప్రసాద్, స్టోర్ డీలర్ కుమార్ ప్రసాద్ తదితర వైఎస్సార్సీపీ నాయకులు, కార్యకర్తలు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



# భక్తిశ్రద్ధలతో శ్రీ బూదలాంబ అమ్మవారి ప్రాణ ప్రతిష్ట

**– పూజల్లో పాల్గొన్న ఎమ్మెల్యే కేతిరెడ్డి**

**–వేలాదిగా అమ్మవారిని దర్శించుకున్న భక్తులు**

ముదిగుబ్బ, మేజర్ న్యూస్ : లక్షలాది కుటుంబా లకు కులదేవతగా, భూదానంపల్లి గ్రామ దేవత.. కోరిన కోర్కెలు తీర్చే కల్పవల్లిగా భక్తు ల నీరాజనాలు అందు కుంటూ భూదనం పల్లిలో కొలువైన శ్రీ బూదలాం బదేవి ప్రాణ ప్రతిష్ట, దేవాలయ జీర్ణోద్ధరణ కార్యక్ర మం వైభవంగా సాగింది. గత నాలుగు రోజులు గా చుట్టుప్రక్కల, దూర ప్రాంతాల నుండి తండో పతం డాలుగా తరలి వచ్చిన భక్తులు అమ్మ వారికి భక్తిశ్రద్ధ లతో పూజలు చేసి మొక్కు లు తీర్చుకొని అమ్మ వారిని దర్శించు కున్నా రు. మండల పరిధి లోని భూదానం పల్లిలో కొండపై కల ఆలయం లో ఉగ్రరూపంతో కొలువై భక్తులకు తన కరుణాకటాక్షాలతో ఆశీర్వదించి వారి మొక్కులు నెరవేర్చే శ్రీ బూదలాంబ దేవికి ప్రతి ఏటా ఉత్సవాలు నిర్వహించడం ఆనవా యితీ. 18 సంవత్సరా లకు ఒకసారి నిర్వ హించే ప్రత్యేక జాతర ప్రాణ ప్రతిష్ట కార్యక్ర మాలు స్థానికులు ప్రత్యేకంగా నిర్వహిం చుకోవడం జరుగు తుంది. సుమారు 20 సంవత్సరాల తర్వాత నిర్వహించిన ఈ ప్రాణ ప్రతిష్ట





కార్యక్రమానికి పెద్ద ఎత్తున భక్తులు తరలి వచ్చి భక్తిశ్రద్ధల తో మొక్కులు తీర్చుకు న్నారు. అమ్మవారికి జంతు సమర్పణ నిర్వహించారు. దేవా లయ ఆవరణలో కుటుంబ సమేతంగా విడిది చేసి తమ మొక్కులు తీర్చుకోవ డం జరిగింది. ప్రాణ ప్రతిష్ట కార్యక్రమంలో భాగంగా శుక్ర శనివా రాలలో గోపూజ, గంగా పూజ అఖండ దీపారా ధన ,నవగ్రహ కలశ స్థాపనము, ప్రత్యేక హెూమాలు వేద పారా యణం వివిధ రకాల హెూమాలు నిర్వహిం చగా ఆదివారం అమ్మవారికి ప్రాణ ప్రతిష్ట ప్రత్యేక పూజలు, సోమవారం బోనాలు, బలుల సమర్పణ నిర్వహించి, సాయంకాలం గ్రామోత్సవం నిర్వహించారు. మంగళవారం భక్తులకు అన్నసంతర్పణ ప్రత్యేక పూజలు నిర్వహించారు. ధర్మవరం శాసనస భ్యులు కేతిరెడ్డి వెంకట్రామిరెడ్డి అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి, అమ్మవారి జాతరలో పాల్గొన్నారు. శాసన సభ్యునితోపాటు మండల కన్వీనర్ సివి నారాయణ రెడ్డి, సీనియర్ నాయకులు ఇందుకూరు నారాయ ణరెడ్డి, పలువురు సర్పంచులు, ఎంపీ టీసీలు, వైకాపా కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు.


జనం కోసమే

సూర్య

మీ అభిప్రాయాలే మా కథనాలు,
నేటి దినపత్రిక సూర్యకు పాఠకులే మార్గ దర్శకులు.
ప్రచురితమయ్యే ప్రతి కథనం, రోజువారి వార్తలపై
మీ అభిప్రాయాలను మా దృష్టికి తీసుకువస్తే
మరింత శ్రద్ధగా మీ అందరి ఆదరణ పొందేలా కృషి
చేస్తామని ముకుళిత హస్తాలతో వేడుకుంటున్నాం..
మరింత సమాచారం అందించాల్సిన
వారు ఎప్పు డైనా మీ అభిప్రాయాలను క్లుప్తంగా
తెలియజేయాలని, ఎల్లవేళలా అందుబాటులో
ఉంటామని తెలియజేస్తున్నాం.

ఉమ్మడి అనంతపురం జిల్లాల
బ్యూరో అండ్ బ్రాంచ్ మేనేజర్
ఎన్. లక్ష్మీనారాయణ
ఫోన్ నెంబర్ : 63011 07116


# రోడ్డు మరమ్మతులకు కౌన్సిలర్ల స్వంత నిధులు

తాడిపత్రి మేజర్ న్యూస్: తాడిపత్రి పట్టణంలోని టైలర్స్ కాలనీ నందు రోడ్డు ధ్వంసం కావడంతో స్థానిక ప్రజలు సమస్యలు ఎదుర్కొంటున్నారు. ఈ విషయంపై పలుమార్లు మున్సిపల్ కమిషనర్ కు ఫిర్యాదు చేసినా ఫలితం లేకపోవడంతో ఈ విషయంపై తెలుగుదేశం పార్టీ కౌన్సిలర్లు స్పందించి మున్సిపల్ చైర్మన్ జేసి ప్రభాకర్ రెడ్డి చొరవతో మంగళవారం టిడిపి కౌన్సిలర్ల సొంత నిధులతో ప్రజల సమస్య పరిష్కారం కోసం ధంసమైన రోడ్డు కు మరమ్మత్తులు మొదలుపెట్టారు. ఈ సందర్భంగా కౌన్సిలర్లు మాట్లాడుతూ అధికార పార్టీ కి చెందిన కొంతమంది నాయకులు వారి అవసరానికి అక్రమంగా రోడ్డు ధ్వంసం చేసి అలాగే వదిలివేశార న్నారు. ఈ సమస్యతో అండర్ డ్రైనేజీ బ్లాక్ అవడంతో మురుగనీరు ఇళ్లల్లో చేరి దుర్వాసనతో స్థానిక ప్రజలు



అసహనం చెందుతున్నారు అన్నారు. ఈ సమస్యపై పలుమార్లు మున్సిపల్ కమిషనర్ కువిన్నవించుకున్న ఎటువంటి స్పందన లేదన్నారు. సమస్య పరిష్కారం కోసం జెసి ప్రభాకర్ రెడ్డి చొరవతో కౌన్సిలర్ల సొంత నిధులతో రోడ్డు మరవత్తులు చేపడుతున్నామన్నారు. టైలర్స్ కాలనీ సమస్య పూర్తి అయ్యేవరకు ఇక్కడే ఉండి బస చేస్తామని సమస్య పరిష్కారం అనంతరం వెళ్తామని అన్నారు.

**రోడ్డు మరమ్మతులు పరిశీలించిన జెసి ప్రభాకర్ రెడ్డి**

ధ్వంసమైన రోడ్డును తెలుగుదేశం పార్టీ కౌన్సిలర్లు సొంత నిధులతో చేపడుతున్న రోడ్డు మరమ్మత్తులను మున్సిపల్ చైర్మన్ జేసి ప్రభాకర్ రెడ్డి మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రోడ్డు మరమ్మత్తులు, డ్రైనేజీ మరమ్మత్తులు ప్రజలకు సౌకర్యవంతంగా ఉండే విధంగా చేపట్టాలని కౌన్సిలర్లకు తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ కౌన్సిలర్లు, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



## కుష్టు వ్యాధి నిర్మూలన అందరి బాధ్యత

అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ : జిల్లా వైద్య , ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ ఈ బి దేవి ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి టెంపరరీ వార్డు నందు మహాత్మా గాంధీ వర్ధంతిని జాతీయ కుష్టు నిర్మూలన దినంగా జరపబడుతున్న సందర్భంగా మహాత్మాగాంధీ చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులు అర్పించడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా వైద్య , ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ ఈబి దేవి మాట్లాడుతూ ఈ రోజు 30 జనవరి నుండి ఫిబ్రవరి 13 వ తేదీ వరకు, 15 రోజుల పాటు "స్పర్ష "లెప్రసి అవగాహన ప్రచారం 2024. "వివక్షను నిర్మూలిద్దాం గౌరవాన్ని స్వాగతిద్దాం "అను నినాదంతో జిల్లా లో కుస్టు వ్యాది నిర్మూ లనపై వైద్య ఆరోగ్య శాఖ సిబ్బంది చేత అవగాహన కార్యక్రమాలు చేపడుతున్నట్లు తెలిపారు. ఈ సందర్భం గా డిఎంహెచ్ఓ వార్డ్ నందు కుష్ఠు వ్యాధి బాధితులకు యం సి ఆర్. చెప్పల్స్ పంపిణి చేయడం జరిగింది. ఈ సమావేశం లో జిల్లా కుస్టు మరియు ఎయిడ్స్, టి బి జిల్లా అధికారి. డా అనుపమ జేమ్స్ ,కుస్టు వ్యాధి నిర్మూలన విభాగం. సిబ్బంది డా గంగాధర్ రెడ్డి ,డా శివారెడ్డి, పారామెడికల్. అధికారి. నాగన్న , హెచ్ఈఓ. సత్య నారాయణ , సూర్యప్రకాష్ రెడ్డి , ఆరోగ్య విద్య అధికారి గంగాధర్ , రాముడు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

## మహాత్మా గాంధీకి జేసీ అస్మిత్ రెడ్డి ఘన నివాళి



తాడిపత్రి మేజర్ న్యూస్: మహాత్మా గాంధీ 76వ వర్ధంతిని పురస్కరించుకొని మంగళవారం తాడిపత్రి పట్టణంలోని పోలీస్ స్టేషన్ సర్కిల్లో ఉన్న మహాత్మా గాంధీ విగ్రహానికి తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ జెసి అస్మిత్ రెడ్డి పూలమాల సమర్పించి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శాంతి, అహింసా మార్గాలను ఎంచుకుని వారి జీవితాన్ని దేశానికి అంకితం చేసిన గొప్ప మహనీయుడు జాతిపిత మహాత్మా గాంధీ అని కొనియాడారు.

### శ్రీ నెట్టికంటి ఆంజనేయ స్వామి

# దేవాలయంలో వేలంపాట

గుంతకల్లు రూరల్, మేజర్ న్యూస్ : గుంతకల్లు మండల పరిధిలోని కసాపురం గ్రామం శ్రీ నెట్టికంటి ఆంజనేయ స్వామి వారి దేవస్థానం నందు మంగళవారం దేవస్థాన కార్యాలయం నందు బహిరంగ వేలం పాట ఒక సంవత్సరం కాలమునకు (1.4.23 నుండి 31.3.24) నిర్వహించబడింది. వేలం పాట ద్వారా కొబ్బరి చిప్పలు ప్రోగు చేసుకోను హక్కును రూ. 18,00,000లకు (గత సంవత్సరం పాటు రూ. 16,50000లు) అర్.మద్దిలేటి పొందారు. వాహనములు టోల్ గేట్ రుసుము వసూలు చేయుటకు గాను రూ. 6,40,000లకు (గత సంవత్సరం పాట రూ. 5,75000లు) బి.హరిశ్చంద్ర పొందారు. చాపలు, బెడ్ షీట్స్ అద్దె ప్రాతిపదికన సప్లై చేయుటకు రూ. 5,20,000లకు (గత సంవత్సరం పాట రూ. 4,45,000లు) జీ.తులసి పొందారు. సెల్ ఫోన్స్ , కెమెరాలు భద్రపరచు లైసెన్సును గాను రూ. 5,50,000లకు (గత సంవత్సరం పాట రూ. 4,60,000లు), భక్తులు సమర్పించిన బియ్యం బేడలు సేకరణకు గాను ఒక్క కిలో రూ. 19లకు (గత సంవత్సరం రూ – 16.50 పై.) పి.నాగశేషుడు అహెూబిలం పొందారు. ఈ బహిరంగ వేలం పాటల కార్యక్రమంలో ఆలయ ఈఓ, ధర్మకర్తల మండలి చైర్మన్ మరియు సభ్యులు, ఆలయ అధికారులు, దేవాదాయ శాఖ ఉరవకొండ తనిఖీ అధికారి, కసాపురం పోలీసు వారు, వేలం పాట దారులు పాల్గొన్నారు.



# లేపాక్షి ఆలయ అభివృద్ధి కోసమే మంత్రి రోజాతో భేటీ

**– ఆలయ అభివృద్ధి కమిటీ చైర్మన్ రమానందన్**

లేపాక్షి మేజర్ న్యూస్: ప్రపంచ ప్రసిద్ధి గాంచిన పర్యాటక కేంద్రం లేపాక్షి వీరభద్ర ఆలయ అభివృద్ధి చేయాలని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సాంస్కృతిక పర్యాటక శాఖ మంత్రి రోజా ను లేపాక్షి ఆలయ కమిటీ చైర్మన్ రమానందన్ విన్నపం చేశారు. మంగళవారం తిరుపతిలో మంత్రి రోజాను కలిసి లేపాక్షి ఆలయ అభివృద్ధికి కృషి చేయాలని, లేపాక్షి ఉత్సవాలు నిర్వహించాలని, యునెస్కో గుర్తింపు దక్కేలా చర్యలు తీసుకోవాలని మాంత్రిని కోరారు.అదేవిధంగా ఆలయానికి సమీపంలో ఉన్న జటాయవు ఘాట్ అర్ధాంతరంగా ఆగిపోయిన అభివృద్ధి పనులను పునరుద్ధరించాలని, మీ సహాయ సహకారాలు మాకు ఎల్లప్పుడూ ఉండాలని, పలు ఆలయ అభివృద్ధి పనుల గురించి చర్చించడం జరిగింది. అందుకు సానుకూలంగా స్పందించిన మంత్రి శిల్పకళా రామమైన లేపాక్షి ఆలయ అభివృద్ధి చేయడానికి,సాంస్కృతిక సాంప్రదాయ లేపాక్షి ఉత్సవాలు నిర్వహణకు , జటాయవు ఘాట్ పునరుద్ధరణ పనులను కొనసాగించేందుకు తన వంతు కృషి చేస్తానని మంత్రి రోజా ఆలయ కమిటీ చైర్మన్ రమా నందన్ కు సూచించారు.



# ఉచిత కంటి వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోండి

**- యువర్ ఫౌండేషన్ ప్రతినిధులు**



**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఫిబ్రవరి 4వ తేదీ ఆదివారం ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం రెండు గంటల వరకు ఉచిత కంటి వైద్య శిబిరమును నిర్వహిస్తున్నట్లు అధ్యక్షులు షీలా నాగేంద్ర, కార్యదర్శి జయరాం, కోశాధికారి బండి నాగేంద్ర తెలిపారు. ఈ సందర్భంగా వారు స్వాతి క్లినిక్ లో కరపత్రాలను విడుదల చేశారు. అనంతరం అధ్యక్ష కార్యదర్శులు మాట్లాడుతూ నేడు యువర్స్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో కంటి శిబిరాలు, నేత్ర స్వీకరణ లాంటి కార్యక్రమాలను ప్రజల నుండి విశేష స్పందన రావడం పట్ల వారు సంతోషాన్ని వ్యక్తం చేశారు. ఈ కంటి వైద్య శిబిరం దాతలుగా గూండా నాగరాజు- సిద్ధి రాజేష్ సిల్క్స్-ధర్మవరం వారు వ్యవహరిస్తున్నారని తెలిపారు. ఈ ఉచిత కంటి వైద్య శిబిరం యువర్ ఫౌండేషన్ వారి సౌజన్యంతో పుష్పగిరి కంటి ఆసుపత్రి - కడప వారిచే నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు. ఈ శిబిరం నందు కంటి శుక్లములు గల వారికి ఉచితంగా పరీక్షలు నిర్వహించి అర్హులైన వారికి ఆరోగ్యశ్రీ/ ఈ హెచ్ ఎస్.. నిబంధనల ప్రకారం ఆపరేషన్లు ఉచితంగా నిర్వహించబడును తెలిపారు. వైద్య శిబిరాలకు వచ్చు వారు ఆరోగ్యశ్రీ ,ఈహెచ్ఎస్ కార్డు, బ్యాంక్ పాస్బుక్, ఆధార్ కార్డు వెంట తీసుకొని రావాలని తెలిపారు. కంటి ఆపరేషన్కు ఎంపికైన వారిని క్యాంపు రోజే హాస్పిటల్కు తీసుకొని వెళ్లడం జరుగుతుందని తెలిపారు. ఆపరేషన్కు వచ్చే రోగులు రెండు జతల బట్టలు,ఒక బెడ్ షీట్ వెంట తీసుకొని రావలెనని తెలిపారు. క్యాంపు చైర్మన్గా నేత్రాలయ ఐ క్లినిక్- ఎన్టీఆర్ సర్కిల్- డి. శ్రీకాంత్ రెడ్డి వ్యవహరిస్తారని తెలిపారు. మా యువర్స్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నేత్రదానం చేయండి, రెండు జీవితాలలో వెలుగు నింపండి, అదేవిధంగా నేత్రదానం కొరకు కూడా మా సంస్థను సంప్రదించాలని వారు తెలిపారు. కావున ఈ ఉచిత కంటి వైద్య శిబిరమును గ్రామీణ, పట్టణ ప్రాంతాలలోని పేద ప్రజలు సద్వినియోగం చేసుకొని, తమ కంటికి సంపూర్ణమైన వెలుగును ఇవ్వాలని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో సభ్యులు డాక్టర్ బి వి సుబ్బారావు, రమేష్ బాబు, పోలా ప్రభాకర్, వైకె శ్రీనివాసులు, బండ్లపల్లి రంగనాథం, చాంద్ భాషా, నాగరాజు ఆచారి (డి ఓ ఏ), సత్రశాల మల్లికార్జున, సుకుమార్, రాధాకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# మహిళా డిగ్రీ కళాశాల అనుమతులు రద్దు చేయాలి

**- ఎస్ఎఫ్ఐ, ఏపీ ఎస్ ఎఫ్ విద్యార్థి సంఘంలు**



**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** పట్టణంలో ఉన్నటువంటి శ్రీ సత్య కృప మహిళా డిగ్రీ కళాశాల యు జి సి నిబంధనల ప్రకారం నిర్వహించడం లేదని పక్క కమర్షియల్ భవనంలో ఈ కళాశాల నడుపుతున్నారని భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ఎఫ్ఐ) ఆంధ్రప్రదేశ్ స్టూడెంట్ ఫెడరేషన్ (ఏపీ ఎస్ ఎఫ్) ఆధ్వర్యంలో నడుపుతున్నారని ఫిర్యాదును ఆర్డీవో కార్యాలయం నందు ఏవో ఖత్రిజున్ కుఫ్రా గారికి వినతిపత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా ప్రధాన కార్యదర్శి నామాల నాగార్జున, ఏపీ ఎస్ ఎఫ్జిల్లా అధ్యక్షుడు రావుల చెరువు సురేష్ మాట్లాడుతూ నిబంధనల కు విరుద్ధంగా కమర్షియల్ కాంప్లెక్స్ లో కళాశాలను నిర్వహిస్తున్నారు అని, అదేవిధంగా విద్యార్థినీయులకు కనీసమైన సౌకర్యాలు కల్పించడం లేదని,అదేవిధంగా ఈ కాంప్లెక్స్ లో ఉన్నటువంటి సెల్ టవర్ రేడియేషన్ ద్వారా విద్యార్థులకు మానసికంగా అనేక సమస్యలు వస్తాయని, తద్వారా అనారోగ్యానికి కూడా గురయ్యే పరిస్థితిలు అధికంగా ఉన్నాయని,అదేవిధంగా 3 బ్యాంక్ ద్వారా అనునిత్యం ప్రజలతో రద్దీగా ఉంటున్న ఈ ప్రదేశంలో విద్యార్థినీయులకు ఇబ్బందికరంగా ఉందని తెలిపారు. కావున తక్షణం అధికారులు ఈ కళాశాలను ఇక్కడి నుండి తొలగించి వేరే చోటకు మార్చే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని వారు తెలిపారు. ఇదే విషయాన్ని యూనివర్సిటీ అధికారుల దృష్టికి పై స్థాయి అధికారుల దృష్టికి తీసుకువెళ్తామని వారు తెలిపారు. ఈ సందర్భంగా ఎఓ ఖత్రిజున్ కుఫ్రా మాట్లాడుతూ తక్షణం వీటిని పర్యవేక్షణ చేసి, సంబంధించిన అధికారుల దృష్టికి తీసుకువెళ్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు దామోదర్ తదితరులు పాల్గొన్నారు.

## గ్రామాలలో ఓటరు

# జాబితాను క్షుణ్ణంగా పరిశీలించండి

**- జనసేన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి**

**చిలకం మధుసూ దన్ రెడ్డి**



**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** నియోజకవర్గంలోని మం డలం పరిధిలోగల గ్రామాలలో ఓటరు జాబి తాను క్షుణ్ణంగా బూత్ కమిటీ సభ్యులు పరిశీలించాలని జనసేన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిలకం మధుసూ దన్ రెడ్డి పేర్కొ న్నారు. ఈ సందర్భంగా వారు నియోజకవర్గంలోని ముదిగుబ్బ, తాడిమర్రి, బత్తలపల్లి మండలాల బూత్ కమిటీ సభ్యులతో ముఖ్య సమావేశాన్ని నిర్వహించారు. అనంతరం చిలక మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ గ్రామాల వారీగా ఓటరు జాబితాను సేకరించిన వారు దొంగ ఓట్లు, డబుల్ ఓట్లు, మృతి చెందిన వారి ఓట్లు ఉన్న ఎడల వాటిని గుర్తించి తొలగించే దిశగా ఎలక్షన్ కమిషన్ దృష్టికి తీసుకు వెళ్లాలని తెలిపారు. తదుపరి బత్తలపల్లి కమిటీ ను నియమించారు. ఈ కమిటీలో అధ్యక్షులుగా పురం శెట్టి రవి, ఉపాధ్యక్షులుగా దాడి తోట కృష్ణయ్య, ఓబిరెడ్డి, ప్రధాన కార్యదర్శులుగా ధారా గంగాధర, గంగయ్య, పెద్దన్న ,ఇండ్ల రామాంజనేయులు, కార్యదర్శులుగా శ్రీనివాసులు, ఇండ్ల గోవర్ధన్, చెన్నారెడ్డి, డి.మధు, పి. మధు, దేవరకొండ నరసింహ, సంయుక్త కార్యదర్శిగా కుళ్లాయప్ప, గొంగటి హరి, రాధాకృష్ణ,నరేంద్ర, వంశీ, చెన్నయ్య, సాయి మోహన్, గోగుల రాజు, ఆర్వేటి రామానంద లకు నియామక పత్రాలను వారు అందజేశారు. ఈ కార్యక్రమంలో ముదిగుబ్బ మండల కన్వీనర్ గుర్రం జయచంద్ర, మత్స్యకార వికాస విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బెస్త శ్రీనివాసులు, మాజీ కౌన్సిలర్ వెంకటరెడ్డి, మండల ఉపాధ్యక్షులు జి. జీవి, పట్టణ నాయకులు అడ్డగిరి శ్యామ్ కుమార్, జిల్లా సంయుక్త కార్యదర్శి జయ రామాంజనేయులు, కార్యనిర్వాహన కమిటీ సభ్యులు కోటికి రామాంజి, శివశంకర్ రెడ్డి, ప్రతాప్ తదితరులు పాల్గొన్నారు.

# ఇద్దరి జీవితాల్లో వెలుగు నింపిన నేత్రదాత



**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** పట్టణంలోని గుడ్ సెట్ కొట్టాలా (తోట దగ్గర) కు చెందిన పి అంకాలమ్మ (79) భర్త లేట్ పుల్లయ్య నాయుడు ఆదివారం మృతి చెందగా, కుటుంబ సభ్యులు నేత్రదానం కొరకు విశ్వ దీప సేవా సంఘం వారికి సమాచారాన్ని అందించారు. తదుపరి విశ్వదేపా సేవా సంఘం వారు కుటుంబ సభ్యులకు నేత్రదానంపై అవగాహన కల్పించి వారి అంగీకారము సహకారముతో, జిల్లా అందత్వ నివారణ సంస్థ హైదరాబాద్ ఎల్వి ప్రసాద్ కంటి ఆసుపత్రి టెక్నీషియన్ నాగరాజు నేత్రాలను సేకరించడం జరిగింది. తదుపరి నేత్రదానానికి సహకరించిన కుటుంబ సభ్యుల్లో కుమారుడు పివిఎన్. నాయుడు, తమ్ముడు ఆర్. నాయుడు, నగేష్ నాయుడు ఆదినారాయణకు విశ్వదీప సేవా సంఘం వారు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు గాజుల సురేష్, ఉపాధ్యక్షులు టిసి. శేఖర్ రెడ్డి ,కార్యదర్శి దేవరకొండ చంద్రశేఖర్, ధనుంజయ, కేశవరెడ్డి, జూజారు రఘు సేవా సంఘం సభ్యులు పాల్గొన్నారు.

## రైతులకు అవగాహన సదస్సు



**కుందుర్పి, మేజర్ న్యూస్ :** మండల కేంద్రంలోని వ్యవసాయ తోటలో కుసుమగిరి రైతు ఉత్పత్తిదారుల కంపెనీ ఆధ్వర్యంలో పలు రకాల అంశాలపై రైతులకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించినట్లు నిర్వాహకులు డిఎం నరసింహామూర్తి తెలిపారు. ఈ సందర్భంగా కల్పతరువు స్వచ్ఛంద సంస్థ ప్రతినిధులు మాట్లాడుతూ పండ్లతోటల పెంపకం వల్ల కలిగే లాభాలను అందుకు తీసుకోవలసిన జాగ్రత్తలను వివరించారు. రైతులకు కావలసిన పండ్లమొక్కలు తామే ఉచితంగా పంపిణీ చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో కల్పతరువు స్వచ్ఛందసంస్థ ప్రతినిధులు రమేష్, కంపెనీ సిబ్బంది కుసుమగిరి రైతు ఉత్పత్తిదారుల (సీఅస్సి) కంపెనీ డైరెక్టర్లు డీఎం నరసింహామూర్తి, ఎంవి లక్ష్మీపతి, సునీల్ మురళి, అతావుల్లా, రమేష్ రామ్మూర్తి, నరేష్, తిప్పయ్య, హనుమంతు పలువురు రైతులు పాల్గొన్నారు.

## టిడిపిని గెలిపిస్తేనే రాష్టానికి భవిష్యత్తు

**-'బాబు ష్యూరిటీ భవిష్యత్తు గ్యారంటీ' లో మాజీ ఎమ్మెల్యే**



**గుత్తి, మేజర్ న్యూస్ :** ప్రజా స్వామ్యాన్ని అపహాస్యం చేస్తున్న వైసీపీ పాలనకు స్వస్థి చెప్పి రానున్న ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీని గెలిపించి రాష్ట్ర ముఖ్యమంత్రిగా చంద్రబాబు నాయుడు పాలనలో రాష్ట్రభవిష్యత్తు ఉంటుందని గుంతకల్లు నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే టిడిపి ఇంచార్జ్ ఆర్ జితేంద్ర గౌడ్ అన్నారు. మంగళవారం 17, 18వ వార్డు జంగాల కాలనీలో బాబు ష్యూరిటీ భవిష్యత్తు గ్యారంటీలో భాగంగా అయన కాలనీలో పర్యటించి ప్రజల సమస్యలు తెలుసుకుని టిడిపి మ్యానిఫెస్టో కరపత్రాలను పంపిణీ చేశారు. ఈ సంధర్భంగా మాజీ ఎమ్మెల్యే జితేంద్ర గౌడ్ మాట్లాడుతూ ఒక్క చాన్స్ అంటూ అధికారంలోకి వచ్చిన జగన్ రాష్ట్రాన్ని సర్వనాశనం చేశారన్నారు. పాదయాత్రలో ఇచ్చిన హామీలను కూడ నెరవేర్చలేదన్నారు. రాష్ట్రంలో అభివృద్ధి లేక అప్పుల ఆంధ్ర గా మార్చరాని అయన మండిపడ్డారు. వైసీపీ ప్రజా వ్యతిరేకత విధానాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని ప్రతి ఇంటికి టిడిపి మ్యానిఫెస్టో కరపత్రాలు చేరెలా కృషి చేయాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. మహిళలను చైతన్య వంతులు చేసేందుకు సూపర్ సిక్స్ పథకాలను ప్రవేశ పెట్టిన ఘనత చంద్రబాబుకు దక్కుతుందని అయన తెలిపారు. అదేవిధంగా భవిత జీవితాలను బాగుండాలని విద్యా కు పెద్దపీట వేసి ఎంతో మంది నిరుద్యోగులకు ఆభ్యున్నతకు తోడ్పాటును ఇచ్చారన్నారు. టిడిపి హయాంలో శ్వాశిత మంచినీటి పథకం కోసం రూ.175కోట్లు నిధులు మంచినీటి పథకానికి మంజూరు చేసిన ఘనత చంద్రబాబు అన్నారు. ప్రస్తుతం గుత్తిలో మంచినీరు లేక ప్రజలు ఇబ్బందులు పడుతుంటే వాటిని పట్టించుకోనే నాధులే లేడు. రాభోయే ఏన్నికల్లో వైసీపీ ప్రజలే బుద్ధి చేప్పే సమయం అసన్నమైందన్నారు. వీటితో పాటు ప్రజల అభ్యున్నతకి చంద్రబాబు ఎర్పాటు చేసిన సంక్షేమ పథకాల గురించి అయన వివరించారు. ఈ కార్యక్రమంలో బిసి సెల్ రాష్ట్ర నాయకుడు పవన్ గౌడ్, హరినాథ్, మాజీ యంపిపి వీరభంద్రయ్య గౌడ్, మండల పట్టణ కన్వీనర్లు రవిశంకర్ గౌడ్, బర్థివలి టిడిపి సీనియర్ నాయకులు రవితేజ, నారాయణ స్వామి, రవి, దిల్కాశీన, శ్రీనివాస్, జిలాన్ యాధవ్.గోవర్ధన్ గౌడ్, సుధీర్ గౌడ్, బాషా, గోవిందు ప్రతాప్తో పాటు టిడిపి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## మానసిక దృఢత్వానికి క్రీడలు ఎంతో అవసరం

**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ :** నగరంలోని కోర్ట్ రోడ్ లోని శ్రీ చైతన్య పాఠశాలలో క్రీడా దినోత్సవాన్ని మంగళ వారం ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథులుగా ఏఎస్పి హనుమంతు, ఏజీఎం సుబ్బారెడ్డి ప్రారంభించారు. ఏజీఎం సుబ్బారెడ్డి మాట్లాడుతూ పిల్లలు మానస కంగా ఎదగాలంటే విద్యతోపాటు క్రీడలు కూడా ఎంతో అవసరము అన్నారు. జీవితంలో వ్యాయామం , యోగా చేయడం వలన శారీరకంగానే కాకుండా మానసికంగా కూడా ఉల్లాసంగా ఉంటామని తెలిపారు. ఏఎస్ పి హనుమంతు మాట్లాడుతూ నేటి మన సమాజంలో విద్యార్థులు తమ జ్ఞానాన్ని పుస్తకానికే పరిమితం చేయకుండా ఆటలతో కూడా బాల్యాన్ని గడపాలని తెలిపారు. దేశంలో శాస్త్రవేత్తలు, డాక్టర్లు వీరే కాకుండా సమాజానికి క్రీడాకారుల ప్రాముఖ్యత ఎంతోఅవసరమని తెలిపారు.దేశంలో పీవీ సింధు, గోపన్న హర్బిందర్ సింగ్ వంటి ఎందరో క్రీడాకారులు ఉన్నారనీ, వారిని స్ఫూర్తిగా తీసుకోవాలనీ తెలిపారు. అనంతరం సాంస్కృతిక కార్యక్రమాల ను తిలకించి క్రీడల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులను అందజేశారు. కార్యక్రమంలో ప్రిన్సిపల్స్ తబస్సుం, శాంత, వైస్ ప్రిన్సిపాల్ బాలకృష్ణ, డీన్లు సిరాజుద్దీన్ అప్పలనాయుడు, మహేష్, గంగాధర్ కోఆర్డినేటర్ శ్రీనివాసరావు, ప్రైమరీ కోఆర్డినేటర్ పూజ, ప్రైమరీ ఇన్చార్జిలు నీరజ ,భారతి, తేజస్విని, పిఇటీ లు కళ్యాణ్, గాయత్రి, భరత్, ఖాసింబీ రాగిణి పాల్గొన్నారు.

## మాజీ మంత్రి పల్లె సమక్షంలో టిడిపిలోకి చేరిక



ఓబులదేవరచెరువు, మేజర్ న్యూస్ : మండలంలోని నల్లగుట్లపల్లి కి చెందిన 11 కుటుంబాలు వైసీ పీని వీడి పుట్టపర్తి లోని స్థానిక తెలుగు దేశం పార్టీ కార్యాల యంలో మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి సమక్షంలో తెలుగు దేశం పార్టీలోకి చేరారు. మంజునాథ్, మునీంద్ర, శ్రీనివాసులు, పెద్ద వెంకటరమణ, ఆంజనే యులు, వెంకటేషులు, చిన్న వెంకటరమణ, సురేంద్రబాబు, రామ ప్ప, రామన్న, కిష్టప్ప, వెంకటరమణ కుటుం బాలు తదితరులు చేరారు. ఈ సందర్భం గా మాజీ మంత్రి పల్లె వారికి తెలు గుదేశం పార్టీ కందు వాలు వేసి పార్టీలోకి సాదరంగా ఆహ్వానిం చారు. పుట్టపర్తిలో తెలుగు దేశం పార్టీ గెలుపుకు కృషి చేయాలని గొప్ప మెజారిటీ సాధించే విధంగా ప్రతి ఒక్కరు కష్టపడాలని వారికి పల్లె సూచించా రు.కొత్తగా పార్టీలో చేరిన వారికి సముచిత స్థానం ఉంటుందని ప్రతి ఒక్కరూ పాత, కొత్త తేడా లేకుండా కలసి కట్టుగా పార్టీ గెలుపుకు సైనికుల్లా పని చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఓడిసి మండల కన్వీనర్ జయచంద్ర, ఎంపీటీసీ శ్రీనివాసులు, సర్పంచ్ శంకర్ రెడ్డి, క్లస్టర్ ఇంచార్జ్ నారపరెడ్డి, రఘునాథ్ రెడ్డి, ఆంజనేయులు, వార్డు మెంబర్ ఆంజనే యులు తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## భవన నిర్మాణ కార్మికుల రిలే నిరాహార దీక్ష

ఓబులదేవరచెరువు, మేజర్ న్యూస్ : ఒడిసి మండలంలో భవన నిర్మాణ కార్మి కులు మంగళవారం బస్టాండ్ కూడలి నుండి తాసిల్దార్ కార్యాలయం వరకు ర్యాలీ చేపట్టి ఆపై రిలే నిరాహార దీక్షలు ప్రారం భించారు.ఈ సందర్భం గా సిఐటియు జిల్లా కార్యదర్శి లక్ష్మీనారా యణ, మండల కార్యదర్శి శ్రీ రాములు, అధ్యక్షులు కుల్లా యప్పలు మాట్లాడు తూ భవన నిర్మాణ కార్మికులకు ఏళ్ల సంవత్సరాల నుండి గూడు లేక మంది అద్దె ఇళ్లలో నివాసం ఉంటున్నట్లు వాపో యారు. ఇళ్లకు బడుగులు కట్టుకోలేక, కుటుం బాలు పోషిం చు కోలేకపోవ డం ఇబ్బందులు ఎదుర్కొం టున్నారని రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికైనా పేదలకు పేదలకు భవన నిర్మాణ కార్మికు లకు ఇళ్ల స్థలాలు ఇచ్చి వారి సమస్యల పరిష్కారం చేయాలని డిమాండ్ చేశారు. కాని పక్షంలో అనేక రూపాల లో ఆందోళన పోరాటా లు నిర్వహించి నంతవరకు పోరాటం కొనసాగిస్తామని ప్రభు త్వాన్ని హెచ్చరిం చారు. ఈ కార్యక్ర మంలో భవన నిర్మాణ కార్మిక సంఘం మండల అధ్యక్షులు కిష్టప్ప, కార్యదర్శి రవి, ట్రెజరర్ సూరి, శ్రీనివాసులు, మ హేంద్ర, సహాయ కార్యదర్శి కేశవ, రమణప్ప, మహిళ నాయకులు మనీ, గంగాదేవి తదితరులు పాల్గొన్నారు.



# పరీక్షల సమయంలో ఫీజుల గోల..

**- ఒత్తిడి పెంచుతున్న విద్యాసంస్థల యాజమాన్యాలు**

**- చదువుపై దృష్టి సారించలేక విద్యార్థుల సతమతం..**

పుట్టపర్తి టౌన్, మేజర్ న్యూస్ : పరీక్షల సమయం దగ్గర పడే కొద్ది ఉన్న సిలబస్ పూర్తి చేయాలని విద్యార్థులను మరింత మెరుగుగా తీర్చిదిద్దాల్సిన యాజమాన్యాలు ఎప్పుడెప్పుడు బకాయి ఉన్న ఫీజులు వసూలు చేసుకుందామని కొన్ని విద్యాసంస్థలు విద్యార్థులపై ఒత్తిడి చేస్తుండడంతో చదువుపై దృష్టి సారించలేక విద్యార్థులు సతమతమ వుతున్నారు. విద్యాసంస్థల యాజమాన్యాలు ఇలా వ్యవహరిస్తుం డడంతో విద్యార్థుల తల్లిదండ్రులు విద్యార్థులు తీవ్ర ఆవేదనకు లోనవుతున్నారు. శ్రీ సత్య సాయి జిల్లా 38 జూనియర్ కళాశాలలో ఉన్నాయి. ఇందులో మొదటి సంవత్సరం 11526 మంది విద్యార్థులు, 10986 మంది ద్వితీయ సంవత్సరం చదువుతున్నారు. ఇందులో ఏ ఒక్క కళాశాల కూడా నిబంధనలకు అనుగుణంగా వ్యవహరించడం లేదు. అధిక ఫీజులు వసూలు చేస్తున్న అధికారులు కూడా విమర్శలు వ్యక్తం అవుతున్నాయి.

### ఫీజులకు, హాల్ టికెట్లకు మెలిక..

పరీక్షల సమయం దగ్గర పడడంతో విద్యాసంస్థల యాజమాన్యాలు ఇదే అదనుగా భావించి ఫీజులు మొత్తం చెల్లిస్తే హాల్ టికెట్లు మంజూరు చేస్తామని విద్యార్థులపై ఒత్తిడి చేస్తుండడంతో చదువుపై దృష్టి సారించలేక విద్యార్థులు తీవ్ర మానసిక ఒత్తిడికి లోనవుతున్నారు. ఫీజుల వసూళ్లకు సంబంధించిన వ్యవహారం విద్యార్థులు గాని విద్యార్థుల తల్లిదండ్రులు గాని బయటకు చెబితే ప్రాక్టికల్ మార్కులు సైతం తగ్గించేస్తామని కొన్ని కళాశాల యాజమాన్యాలు బెదిరింపులకు దిగుతున్న ట్లు తెలుస్తోంది.

### అధిక ఫీజులు వసూలు చేస్తే కఠిన చర్యలు తప్పవు..

ఫీజుల వసూళ్లకు సంబంధించి హాల్ టికెట్లతో మెలిక పెట్టడం సరికాదు. ప్రాక్టికల్స్ పేరిట అదనంగా ఫీజులు వసూలు చేసిన కఠిన చర్యలు తీసుకుంటాం. ఏ ఏ సంవత్సరం చదువుతున్న విద్యార్థులకు ఎంత ఫీజులు వస్తువులు చేయాలో ఇప్పటికే ఆయా కళాశాలలకు సూచించాం. అధిక ఫీజుల వసూళ్లకు సంబంధించి విద్యార్థులు గాని విద్యార్థుల తల్లిదండ్రులు ఎవరు ఫిర్యాదు చేసిన చర్యలు తీసుకుంటాం. **సురేష్ బాబు - ఆర్ఐఓ**

### నిబంధనలు పాటించని విద్యా సంస్థలపై చర్యలు తీసుకోవాలి



ప్రభుత్వ నిబంధనలు ఉల్లంఘించి వ్యవహరిస్తున్న విద్యాసంస్థలపై అధికారులు చర్యలు తీసుకోవాలి. ఫీజులతో సంబంధం లేకుండా ప్రతి ఒక్క విద్యార్థికి హాల్ టికెట్లు మంజూరు చేయాలి. విద్యా సంస్థల ఒత్తిడి వల్ల విద్యార్థులకు ఏదైనా జరగరానిది జరిగితే ఆయా విద్యా సంస్థల యాజమాన్యా లే బాధ్యత వహించాల్సి వస్తుంది.

**- రాజేంద్ర యాదవ్, ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు**

### అధికారుల తీరు సరికాదు..



నిబంధనలు ఉల్లంఘించి ఇష్టమొచ్చినట్టు ఫీజులు వసూలు చేస్తున్న అధికారులు చోద్యం చూస్తుండడం తగదు. ఇటువంటి కళాశాలపై కఠిన చర్యలు తీసుకోవడమే కాకుండా ఆ విద్యాసంస్థల గుర్తింపు రద్దు చేయాలి. విద్యార్థుల తల్లిదండ్రులను ఫీజుల పేరుతో వేధిస్తున్న యాజమాన్యాల విషయంలో అధికారులు మీనమేషాలు లెక్కిస్తుండడం మంచిది కాదు. అధికార యంత్రాంగం స్పందించకపోతే ఉద్యమిస్తాం.

**- పవన్ కుమార్, ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు**

## స్వాతంత్ర్య పోరాటాలకు అహింసే ఆయుధం

ముదిగుబ్బ, మేజర్ న్యూస్ : బ్రిటిష్ నిరంకుశ పాలనలో బానిసలుగా దుర్భర జీవనం సాగి స్తున్న దేశ ప్రజల కు స్వేచ్ఛ, స్వాతంత్రాలు అందించడానికి, స్వతంత్రం కోసం పోరా డుతున్న పలు దేశాల స్వతంత్ర పోరాట యో ధులకు సత్యాగ్రహం అనే అహింస ఆయు ధాన్ని అందించి, ప్రజల మనసులలో జాతిపి తగా మహాత్మా గాంధీగా నిలిచిపో యారని మంగళవారం మండల కేంద్రంలో నిర్వ హించిన మహా త్మా గాంధీ వర్ధంతి కార్యక్రమంలో రాయల సీమ పొలిటికల్ చైర్మన్ వంకదారి వెంకటేశులు పేర్కొన్నారు. స్థానిక బస్ షెల్టర్ వద్ద ఆర్య వైశ్య సంఘం నాయ కుల ఆధ్వర్యంలో మహాత్ముని చిత్రప టానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. బ్రిటిష్ పాలకుల వందేళ్ల నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా అహింసా విధానములో ప్రజలను ఏకతాటిపై తెచ్చి దేశ ప్రజలు ఎదురుచూ స్తున్న స్వేచ్ఛ వాయు వులు అందించిన అహింసా వాది మహా త్మా గాంధీ తాను నమ్మి న సిద్ధాంతాలకు కట్టు బడి ఉన్నారని, ఆయ న సిద్ధాంతాలు ఆశయాలు అందరికీ అనుసరణీయమన్నారు. ప్రస్తుత సమాజంలో



ప్రపంచవ్యాప్తంగా గాంధీ ఆశయాలు, విధానాలుకు ప్రాధాన్యత ఇస్తున్నారన్నారు. కొండగట్టుపల్లి ప్రభుత్వ పాఠశాలలో ప్రధానోపాధ్యా యులు సత్యనారాయణ ఆధ్వర్యంలో గాంధీ వర్ధంతి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గాంధీజీ సేవలను, అమలు చేసిన విధానా లను విద్యార్థులకు వివరించారు.

## తెలుగుదేశం పార్టీ అంటే బీసీల పార్టీ : సామకోటి

బుక్కపట్నం మేజర్ న్యూస్ : బుక్కపట్నం మండల కేంద్రం బుచ్చయ్య గారి పల్లి గ్రామంలో మంగళవారం పత్రికా ముఖంగా శ్రీ సత్యసాయి జిల్లా తెలుగుదేశం పార్టీ సామకోటి ఆదినారాయణ మాట్లాడుతూ... బడుగు బలహీన వర్గాలకు అండగా నిలబడింది తెలుగుదేశం పార్టీ మొట్టమొదటిసారిగా రిజర్వేషన్లు తీసుకొచ్చిన ఘనత నందమూరి తారక రామారావు గారిదని అనంతరం రిజర్వేషన్లను పెంచి పదవుల్ని ఇచ్చిన ఘనత మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అంతేకాకుండా కార్పొరేషన్ లు ఏర్పాటు చేసి కార్పొరేషన్ల ద్వారా సబ్సిడీ రుణాలు ఇచ్చిన ఘనత తెలుగుదేశం పార్టీ నారా చంద్రబాబు నాయుడు కొనియాడారు అనంతరం వైయస్ఆర్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత కార్పొరేషన్లకు ఒక్క రూపాయి నిధులు ఇవ్వకుండా కార్పొరేషన్లను నీరుగార్చిన వైసీపీ ప్రభుత్వం అంటూ మండిపడ్డారు, ఇటువంటి తరుణంలో బీసీలందరూ ఏకతాటిపై ఉంటూ వచ్చే ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీకి అండగా ఉండి నారా చంద్రబాబునాయుడు ముఖ్యమంత్రి గా చేసుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందని అన్ని వర్గాల వారు తెలుగుదేశం పార్టీకి అండగా ఉండాలని బీసీ కుటుంబ సభ్యులకు తెలియజేశారు. ఈ కార్యక్రమం లో మాజీ ఎంపీటీసీ జయరాం, చెర్లోపల్లి బీసీ నాయకులు చెన్నప్ప, కిట్టయ్య, తిక్కప్ప,ఓబుల్ రెడ్డి, అంజి, ప్రసాద్, సుధీర్,చందు, యశ్వంత్, అనిల్ వాల్మీకి, విజయ్, మహేష్, కటుమ భాస్కర, పవన్,విజయ్,కిరణ్ గంగాద్రి, వెంకట్రాముడు, యువ నాయకులు నాగరాజు, వెంకటేష్, నారాయణస్వామి,రమణ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



# ప్రాంతీయ పార్టీలు రాష్ట్రానికి, సమాజానికి చీడ పురుగులాంటివి

**- బిజెపి కి మళ్లీ అధికారం కట్టబెడితే దేశం అధోగతె..**

**- మళ్లీ మడకశిర నినాదంతో ప్రజల్లోకి సిడబ్ల్యుసి సభ్యులు రఘువీరారెడ్డి**





మడకశిర మేజర్ న్యూస్ : ప్రాంతీయ పార్టీలు రాష్ట్రానికి సమాజానికి చీడపురుగు లాంటివనీ అలాంటి వాటిని ప్రోత్సహించరాదని కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ సభ్యులు డాక్టర్ నీలకంఠాపురం రఘువీరారెడ్డి భావోద్వేగంతో పేర్కొన్నారు. మంగళవారం మడకశిర పట్టణంలోని నీలకంఠ శీతల గిండంగి ఆవరణంలో నియోజకవర్గ స్థాయి కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలతో ప్రత్యేక సమావేశం నిర్వహించి త్వరలో జరుగబోవు ఎన్నికల సమారానికి సంబందించి అనుసరించాల్సిన విధివిధా లపై దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశానికి మాజీ ఎమ్మెల్యే,జిల్లా కాంగ్రెస్ పార్టీ రథసారథి సుధాకర్ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా రఘువీరారెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో రాజన్న రాజ్యం తీసుకురావాలని దృఢ సంకల్పంతో కొత్తగా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలుగా బాధ్యతలు చేపట్టిన షర్మిలారెడ్డి రాష్ట్రంలోని అన్ని జిల్లాలలో పర్యటించడం జరిగిందన్నారు. ఆమె పర్యటనలు విజయవంతం కావడం తో అధికార ప్రభుత్వానికి చెమటలు పట్టడం జరిగిందని దీనిని జీర్ణించుకోలేక ఆమెపై వ్యక్తిగత విమర్శలు చేయడంకు పూనుకున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. దివంగత ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి చనిపోవడానికి ముందు కాంగ్రెస్ పార్టీలో రాహుల్ గాంధీని దేశ ప్రధాని చేయాలని చెప్పడం జరిగిందని చెప్పారన్నారు. దీంతో అతని ఆశయ సాధన కోసమే ఆమె కాంగ్రెస్ పార్టీలో చేరి ఆ లక్ష్యం దిశగా అడుగులు వేస్తున్నది చెప్పుకొచ్చారు. అయితే ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి ని బహిరంగ సభల్లో షర్మిల రెడ్డి అడిగిన ప్రశ్నలకు సమాధానం ఇవ్వకుండా వ్యక్తిగత విమర్శలు చేస్తూ ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారన్నారని ధ్వజం ఎత్తారు. ప్రతిపక్ష పార్టీ తెలుగుదేశం , పాలక వైయస్సార్ ప్రభుత్వం రెండు భారతీయ జనతా పార్టీకి బానిసలుగా తలోగ్గి ఆంధ్ర రాష్ట్రాన్ని తాకట్టు పెట్టారని విమర్శలు గుప్పించారు. వ్యవసాయ రంగానికి, రైతులకు సంబంధిం చిన నల్ల చట్టాలను పార్లమెంటులో భారతీయ జనతా పార్టీ తీసుకొని వస్తే పార్లమెంటులో ఓట్లు వేసి మద్దతు తెలిపారు మండిపడ్డారు. కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు కులా ల గురించి మాట్లాడడం సరికాదన్నారు. షర్మిల పర్యటన సభల్లో ఆమె ప్రభుత్వానికి ప్రశ్నిస్తున్న ప్రశ్నలకు సమాధానాలు ఇవ్వకుండా ఇతరుల చేత ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఆమెపై వ్యక్తిగతంగా విమర్శించడం ప్రజాస్వామ్యానికి పెను ప్రమాదం అన్నారు.ఇది కట్టడి చేయవలసిన బాధ్యత అన్నగా ముఖ్యమంత్రిగా జగన్మోహ న్ రెడ్డికి బాధ్యత లేదా అని ప్రశ్నించారు?. వైయస్ జగన్మోహన్ రెడ్డి ఎంపీగా ఉన్నప్పుడు తన తండ్రి ఆశయం నెరవేర్చాలని అందుకు ప్రజలను చైతన్యం చేస్తానని చెప్పిన అతను ముఖ్యమంత్రి అయిన తర్వాత దానిని తుంగలోకి తొక్కి తండ్రి ఆశయానికి నీరుగార్చా రని దుయ్యబట్టారు. కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలో దేశంలో 25 లక్షల కోట్లు అప్పు చేస్తే కేవలం 10 సంవత్సరాలలోనే బిజెపి ప్రభుత్వం నేటి వరకు 110 లక్షల కోట్లు అప్పులు చేసినా అభివృద్ధి శూన్యమని వ్యంగ్యాస్త్రాలు సంధించారు. రాష్ట్రంలో బిజెపి అంటే బాబు జగన్ పవన్ అన్న భావనతో బిజెపికి రాష్ట్రాన్ని తాకట్టు పెట్టారని ఆయన తూర్పారపెట్టారు.ముగ్గురు కలిసి భారతీయ జనతా పార్టీతో తొత్తులుగా ఏర్పడి రాష్ట్రాన్ని సర్వనాశనం చేశారని పేర్కొన్నారు. వీరి మూలంగా రాష్ట్ర విభజన తర్వాత రాష్ట్రానికి రావలసిన హక్కులను సైతం తీసుకొని రావడంలో వీరు విఫలం చెంది రాష్ట్రాన్ని అన్యాయం చేశారని తెలిపారు. విడిపోయిన ఆంధ్ర రాష్ట్రాన్నికి, దేశానికి మేలు చేయడమే లక్ష్యంగా కాంగ్రెస్ పార్టీ దేశంలో రాష్ట్రంలో పనిచేయడం జరుగుతుందని కావున ప్రజల సైతం వీటిని గమనించి రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులకు మద్దతుగా నిలిచి గెలిపించ వలసిన అవసరం ఎంతైనా ఉందన్నా రు.మరి ముఖ్యంగా ప్రాంతీయ పార్టీలు రాష్ట్రానికి, సమ సమాజానికి చీడపురు గులాంటివనిపేర్కొన్నారు.బిజెపికి నేతృత్వంలో ప్రస్తుతం జరగబోవు పార్లమెంట్ సమావేశా లు చివరి సమావేశాలని జోష్యం చెప్పారు.బిజెపికి మళ్ళీ అధికారం కట్టబడితే యావత్ దేశం అధోగతి పాలు కావడం తద్యమన్నారు.మళ్లీ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి తీసుకురావడంలో భాగంగా మడకశిర నినాదంతో ఐదవ తేదీన మడకశిరలో షర్మిల బస్సు యాత్ర చేపడు తున్నారు . గతంలో దివంగత ముఖ్యమంత్రి రాజశేఖర్ రెడ్డి ఈ ప్రాంతంలో రాజీవ్ పల్లెబాట పట్టి పర్యటించిన విధంగానే షర్మిల కూడా ఇక్కడ పర్యటన చేపట్టి ఇందిరమ్మ రాజ్య ఆకాంక్షలను నెరవేర్చడానికి ఎన్నికల శంఖారావానికి శ్రీకారం చుట్టబోతున్నారని పేర్కొన్నారు. మడకశిర నియోజక వర్గం గత తెలుగుదేశం పాలనలో ను, ప్రస్తుత వైయస్సార్ పార్టీ అధికారంలో వుండగానే పరిపాలన , సంక్షేమాలు గాడి తప్పాయని వీటిని సరిదిద్ది పునః గాడిలోకి పెట్టి మడకశిర ప్రాంతాన్ని పూర్వ వైభవం తీసుకొని రావడానికి పార్టీ శ్రేణులందరూ కలిసి కట్టుగా పనిచేయాల్సి అవసరం ఉందన్నారు. ముఖ్యంగా ఈ రెండు ప్రభుత్వాల పరిపాలనలో మడకశిర ప్రాంతం ప్రశాంత వాతావరణం నిర్వీర్యం అయ్యిందని గతి తప్పిన ప్రశాంతంతను చరిత్రలో నిలచిపోయేలా చేయడం కోసం మళ్లీ మడకశిర “అన్న నినాదంతో ప్రజల్లోకి వెళదామని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. గల్లి నుండి ఢిల్లీ వరకు కాంగ్రెస్ పార్టీ గెలవాలి అనే సంకల్పంతో మీరందరూ భాగస్వాములు కావాలని సందేశం ఇచ్చారు.మడకశిరలో కాంగ్రెస్ జెండా ఎగరవేసి అసెంబ్లీలో అడుగుపెట్టడం జరుగుతుందని ఆయన ధీమా వ్యక్తం చేశారు. మాజీ ఎమ్మెల్యే సుధాకర్ మాట్లాడుతూ రాను న్న ఎన్నికల్లో ప్రతి ఒక్కరు కష్టపడి పని చేయాలన్నారు. ఈ సమావేశంలోనాయకులు ప్రభాకర్ రెడ్డి,నరసిం హమూర్తి మంజునాథ్, గౌడప్ప, నాగరాజు, నాగభూష ణం, డాక్టర్ రవి శంకర్, తిపే నరసప్ప, వరదరాజులు, గుడిబండ మండల కన్వీనర్ నాగరాజు, మణురు బయప్పరెడ్డి ఐదు మండలాల పార్టీ శ్రేణు పాల్గొన్నారు.

## విశాఖ జిల్లా ప్రజా రవాణా అధికారి వైఖరికి నిరసన



కదిరి, మేజర్ న్యూస్ : విశాఖపట్నం జిల్లా ఆర్టీసీ ప్రజా రవాణా అధికారి నేషనల్ మజ్దూర్ యూనిటీ అసోషియేషన్ సభ్యులు, నాయకుల పట్ల అవలంభిస్తున్న ఉద్యోగ వ్యతిరేక విధానాలపై రాష్ట్ర కమిటి పిలుపు మేరకు మంగళవారం ఉద యం టీ విరామ సమ యంలో కదిరి డిపో నందు జి.రామక్రిష్ణ, డిపో అధ్యక్షుడు డి అధ్యక్షతనగా గేట్ మీటింగ్ నిర్వహించి నిరసన తెలిపారు. రాష్ట్ర ఉపాధ్యక్షులు హరిమోహన్, ఎన్.వి.రమణ మాట్లా డుతూ విశాఖ ప్రజా రవాణా అధికారి, ఎన్ఎంయు సభ్యులపై కక్ష సాధింపు చర్యలు మానాలని, సంస్థకు నష్టం కలిగించే చర్య లు వెంటనే ఆపాలని, కేంద్ర కార్యాలయం ఇచ్చిన ఆదేశాలను తప్పకుండా అమలు చేయాలన్నారు. సంస్థకు నష్టం కలిగించే విధంగా షెడ్యూళ్ళు, బదిలీలు, మార్పులు, చేర్పులు చేసిసంస్థకు నష్టం కలిగించే పద్దతు లు మానాలని, ఉద్యో గభద్రత జి.వో 1/19 సర్క్యులర్ ను అమలుచేయాలన్నారు. ఎన్ఎంయుఏ నాయ కులను పోలీస్ స్టేషన్లో నిర్బంధించటకు కారణ మైన జిల్లా అధికారి పై చర్యలు తీసుకోవా లని, విశాఖ జిల్లాలో కౌన్సిలింగ్ పద్ధతిలో కండక్టర్, డ్రైవర్ల డ్యూటీ చార్టులను, జిల్లా కమిటీ ఇచ్చిన మెమోరాండంలోని సమస్యలను వెంటనే పరిష్కరించాలన్నారు. ఈకార్యక్రమంలో కార్య దర్శి బైరిశెట్టి, రీజియన్ అధ్యక్షులు అశ్వర్థ మయ్య,గంగన్న, ఓబులేసు, శ్రీధర్, రామచంద్ర, శ్రీనివాసులు, డి.ఎల్. నారాయణ, గంగిరెడ్డి, జీవ్లానాయక్,మల్లికార్జున,సోమశేఖర్, రామ్మో హన్ పాల్గొన్నారు.

## జాతిపితకు కాంగ్రెస్ నాయకులు నివాళి

తాడిపత్రి మేజర్ న్యూస్ : తాడిపత్రి పట్టణంలో మహాత్మా గాంధీ 76వ వర్ధంతి సందర్భంగా కాంగ్రెస్ నాయకులు మంగళవారం పోలీస్ స్టేషన్ సర్కిల్లో ఉన్న మహాత్మ గాంధీ విగ్రహానికి పూలమాల సమర్పించి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శాంతి, అహింసా మార్గం లోనే దేశానికి స్వాతంత్రం సాధ్యమని నమ్మి, అంటరానితనం, కుల,మత వివక్ష లేని సమాజ స్థాపనకు కృషి చేసిన జాతిపిత మహాత్మా గాంధీ అని కొనియాడారు.సమన్వయ కమిటీ సభ్యులు నజీర్ అహ్మద్, జిల్లా ఉపాధ్యక్షులు మనీయార్ గౌస్ పీర్,జిల్లా మైనార్టీ ఉపాధ్యక్షులు సయ్యద్ సాదిక్ భాషా ఖాద్రి,జిల్లా మైనార్టీ ప్రధాన కార్యదర్శి మహబూబ్ బాషా, జిల్లా మైనార్టీ కార్యదర్శి జబీర్, అసెంబ్లీ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు మన్సూర్ అలీ, పట్టణ కార్యదర్శి మహమ్మద్ అలీ, , కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



## కుందుర్పిలో ఆడుదాం ఆంధ్ర సంబరాలు



కుందుర్పి, మేజర్ న్యూస్ : గ్రామీణ ప్రాంతంలోని క్రీడాకారుల ప్రతిభను వెలితికి తీసేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఆడదాం ఆంధ్ర కార్యక్రమంలో నియోజకవర్గ స్థాయిలో విజయం సాధించి జిల్లా స్థాయికి వెళ్లిన కుందుర్తి లింగాజిట్లు అధికారులు ప్రజా ప్రతినిదులుకలిసి మంగళవారం సంబరాలు చేసుకున్నారు. ఆడదాం ఆంధ్ర లో భాగంగా నియోజకవర్గ స్థాయిలో విజయంసాధించిన కుందుర్పి మండలానికి చెందిన క్రీడాజట్లు కోకో(పురుషులు) మొదటి స్థానాన్ని సాధించి జిల్లాస్థాయికి వెళ్లగా,క్రికెట్ (రెండో స్థానాన్ని), వాలీబాల్ (రెండో స్థానాన్ని),బ్యాడ్మింటన్ (రెండవ స్థానాన్ని) సాధించారు. వాలీబాల్ (మహిళలు) మొదటిస్థానాన్ని,కబడి (మొదటి స్థానాన్ని)తో జిల్లా స్థాయికి వెళ్లారు. క్రికెట్ (రెండో స్థానాన్ని) కోకో(మూడో స్థానాన్ని) సాధించారు. మంగళవారం జరిగిన విజయోత్సవ ర్యాలీలో తహశీల్దార్ విజయ్ కుమారి, ఎంపీడీవో లక్ష్మీనరసింహ, జడ్పిటిసి రాధాస్వామి, ఎంపీపీ కమల నాగరాజు, ఎస్ఐ వెంకటస్వామి, మండల విద్యాశాఖ అధికారులు తిప్పేస్వామి, ఓబుళపతి, మండల ఉపాధ్యక్షులు భీంరెడ్డి, వైసీపీ సర్పంచ్ మారుతీశ్వరి రామమూర్తి, మహతపురం సర్పంచ్ జగన్, వైసీపీ మండల కన్వీనర్ సత్యనారాయణశాస్త్రి, ఎంపీటీసీ గంగమ్మ హనుమంతరాయుడు, ముస్లిం మైనార్టీ జిల్లానేత ఆతావుల్ల, మండలంలోని వివిధ పాఠశాలలకు చెందిన పాఠశాల ప్రధానోపాధ్యాయులు, వ్యాయామ ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఘనంగా మహాత్ముడి వర్ధంతి



కదిరి, మేజర్న్యూస్ : పట్టణంలోని జనసేన పార్టీ కార్యాలయంలో మంగళవారం జాతిపిత మహాత్మ గాంధీ వర్ధంతి వేడుకలను ఆ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ భైరవ ప్రసాద్ ఆధ్వర్యం లో ఘనంగా నిర్వహించారు. జాతిపిత గాంధీ చిత్రపటాన్ని ఏర్పాటు చేసి పూల మాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. మన కోసం మనం జీవించడం గొప్ప కాదు.. పరుల కోసం జీవించడం పరామార్థం అని గాంధీ సందేశాన్ని నాయకులు గుర్తు చేసుకొన్నారు. దేశానికి జాతిపితగా కీర్తింప పడుతున్న గాంధీజీ విగ్రహం ఎక్కడో పాఠశాలలో ఉందని, ఇది మన పాలకుల నిర్లక్ష్యానికి నిదర్శనమంటూ ఆరోపించారు. కదిరి పట్టణంలోని ఓ సర్కిల్ నందు మహాత్ముడి విగ్రహం ఏర్పాటు చేసేలా పాలకులు చర్యలు చేట్టాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో జనసేన పట్టణ అధ్యక్షుడు చలపతి, నాయకులు రవికుమార్, లక్ష్మన్న, కిన్నెర మహేష్ , ఆంజిబాబు, ప్రతాప్, రామచంద్ర, రమణ, వంశీ, కృష్ణకాంత్, గోపాల్, రాము, అంకాలప్ప, అరవింద్ పాల్గొన్నారు.

## తాగు నీటి సమస్యను తీర్చిన మెట్టు గోవింద్ రెడ్డి

డి హీరేహాల్, మేజర్ న్యూస్ : సాగు నీటి సమస్య ఉందని కల్యాం పంచాయితీ గ్రామ ప్రజలు గ్రామ సర్పంచ్ యు నాగరాజు, ఎంపీటీసీ సురేష్ ఆధ్వర్యంలో మెట్టు గోవింద్ రెడ్డి దృష్టికి తీసుకుపోగా మెట్టు గోవింద రెడ్డి వెంటనే స్పందించి, బోర్ వేయించడం జరిగింది. పుష్కలంగా నీళు పడ్డాయని ఆ గ్రామ ప్రజలు రాయదుర్గం వైస్సార్సీపీ అభ్యర్థి మెట్టు గోవింద్ రెడ్డి కృతజ్ఞతలు తెలియజేస్తూ సంతోషాన్ని వ్యక్త పరిచారు.



## రైతులకు అనుకూలంగా బ్రిడ్జిని ఏర్పాటు చేస్తాం

**– రైల్వే అధికారి ఉమామహేశ్వర్**

**– 15 అడుగుల ఎత్తు గల అండర్ బ్రిడ్జ్ ను కోరిన రైతులు**



డి హీరేహాల్, మేజర్ న్యూస్ : మండల పరిధిలోని పాత హడగలి, కాదలూరు, కొత్త హడగిలి, పెన్నంపల్లి పలు గ్రామాల్లో రైతులు 15 అడుగుల ఎత్తు పది అడుగుల వెడల్పు గల నూతన అండర్ గ్రౌండ్ బ్రిడ్జి ను ఏర్పాటు చేయాలని రైల్వే అధికారి ఉమామహేశ్వరుని ఈ గ్రామ ప్రజలు కోరుకున్నారు. వెంటనే స్పందించిన రైల్వే అధికారి ఉమామహేశ్వర్ ఈ నాలుగు గ్రామాల ప్రజలు రాయదుర్గం నుండి బళ్లారి వెళ్లే లైన్ నెంబర్ 28 కిలోమీటర్ 35/2-3 రైల్వే ట్రాక్, డి హిరెహాళ్ మండలంలోని పాతఅడగలి దగ్గర నుండి రైల్వే ట్రాక్ మీదుగా కర్ణాటక ప్రాంతమైన పెన్నంపల్లి, గ్రామాల రైతులకు రైల్వే ట్రాక్ దాటిన తర్వాత వ్యవసాయ పొలాలు ఉండడంతో రైతులు ఈ ట్రాక్ పై ప్రయాణిస్తున్నారని, రైతులకు కోరిన విధంగా రైల్వే ఉన్నతాధికారులకు సమాచారాన్ని ఆయన పంపిస్తున్నట్లు రైతులకు నచ్చజెప్పారు. ఈ కార్యక్రమంలో పాత హడగలి, కొత్త హడగలి, కాదులూరు, పెన్నంపల్లి గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## ఆడుదాం ఆంధ్ర విజయం సాధించిన జట్టును సన్మానించిన సర్పంచ్



బుక్కపట్నం మేజర్ న్యూస్ : ఆడుదాం ఆంధ్ర లో భాగంగా నియోజకవర్గస్థాయిలో బుక్కపట్నం కి చెందినటువంటి కబడ్డీ క్రీడాకారులు ప్రతిభ చాటారు నియోజవర్గం స్థాయిలో జరిగినటువంటి కబడ్డీ పోటీలో బుక్కపట్నం సచివాలయం 2 కి సంబంధించినటువంటి క్రీడాకారులు ప్రథమ స్థాయిలో విజయం సాధించారు వీరిని బుక్కపట్నం సర్పంచ్ నాగలక్ష్మి రాజు అభినందించారు అలాగే మీరు జిల్లా స్థాయిలో కూడా విజయం సాధించి బుక్కపట్నం సచివాలయానికి గౌరవం తీసుకొని రావాలని మనస్ఫూర్తిగా మనస్ఫూర్తిగా కోరుకుంటూ క్రీడాకారులను అభినందించారు ఈ కార్యక్రమంలో కబడ్డీ కోచ్ పిఈటి శివ. శ్యామ్ మరియు క్రీడాకారుల కెప్టెన్ జగదీష్ అలాగే షౌకత్ సెక్ష చరణ్ హరి ఈశ్వర్ వెంకీ వీరితోపాటు సీనియర్ క్రీడాకారులు సాయికుమార్ నగేష్ పాల్గొన్నారు.

## వైయస్సార్ బీమా తక్షణ సాయం అందజేత



లేపాక్షి మేజర్ న్యూస్: మండలం లోని చోళసముద్రం గ్రామం ఎస్సీ కాలనీ కు చెందిన జి. రాధమ్మ అనారోగ్యంతో మరణించడం జరిగింది. వారి కుటుంబానికి వైయస్సార్ బీమా పథకం తక్షణ సహాయం కింద పదివేల రూపాయలను వైఎస్ఆర్సిపి మండల కన్వీనర్ జి. నారాయణస్వామి చేతుల మీదుగా మృతురాలి కుమారుడు కీ మంగళ వారం నాడు అందజేశారు. ఈ సందర్భంగా నారాయణస్వామి మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి రాష్ట్రవ్యాప్తంగా అమలు చేస్తున్న వివిధ సంక్షేమ కార్యక్రమాల లో భాగంగా వైయస్సార్ బీమా పథకాన్ని ప్రతిష్టాత్మకంగా అమలు చేయడం జరుగుతుం దన్నారు. ఈ పథకం మృతి చెందిన వ్యక్తి దహన సంస్కారాల కోసం వారి కుటుంబానికి తక్షణ సహాయం కింద పదివేల రూపాయలను రాష్ట్ర ప్రభుత్వం అందజేస్తుందని , అందులో భాగంగా ఇటీవలే మరణించింన రాధమ్మ కుటుంబానికి వైఎస్ఆర్ బీమా పథకం అమలైందని మొదటి విడతగా మృతురాలి కుటుంబ సభ్యులకు 10 వేల రూపాయలు అందజేశాం అని మిగిలిన మొత్తం వారికి త్వరగా అందేలా చూస్తామన్నారు. ఈ కార్యక్రమంలో కోడిపల్లి సర్పంచ్ మంజునాథ్, వెల్ఫేర్ అసిస్టెంట్ మహేంద్ర తదితరులు ఉన్నారు.

## బదిలీ ఎస్సైకు అధికారుల వీడ్కోలు

బుక్కపట్నం మేజర్ న్యూస్ : బుక్కపట్నం మండల పోలీస్ స్టేషన్ పనిచేస్తున్నటువంటి ఎస్సై నరసింహుడు బదిలీపై వెళుతున్న సందర్భంగా బుక్కపట్నం పోలీస్ స్టేషన్లో ఘనంగా వీడ్కోలు సభను నిర్వహించారు ఈ కార్యక్రమానికి డిఎస్పీ వాసుదేవన్ సీఐ రామయ్య తదితర పోలీసు అధికారులు హాజరయ్యారు అందులో భాగంగా బదిలీపై వెళ్తున్న ఎస్సై నరసింహులు ను బుక్కపట్నం ప్రెస్ క్లబ్ సభ్యులు, బుక్కపట్నం నాయకులు అధికారులు ఘనంగా సన్మానించారు . మాట్లాడుతూ బుక్కపట్నం మండలం పరిధిలో మంచి సేవాభావంతో పనిచేసిన ఎస్సై మంచి ఉన్నత పదవులు అలంకరించాలని కోరుకున్నారు ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ రమణ ,ఎంపీపీ శ్రీధర్ రెడ్డి, జెడ్పిటిసి గోవర్ధన్ రెడ్డి, వైస్ ఎంపీపీ పతాంజలి, బుక్కపట్నం మేజర్ సర్పంచ్ నాగలక్ష్మి రాజు పోలీస్ అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

